# శుభోదయం

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 209, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) గురువారం - 10 - అక్టోబర్ - 2024


## ఎన్నికలను లైట్‌గా తీసుకోవద్దు



హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

ఒంటరిగా బరిలోకి దిగి చతికిలబడింది.

ఈ క్రమంలో అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు.

ఢిల్లీ: హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీపార్టీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఒంటరిగా బరిలోకి దిగి చతికిలబడింది. ఈ క్రమంలో మిగతా 2లో

## మోదీజీ.. యుద్ధాన్ని ముగించాలని కోరుకుంటున్నాం



ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టడుకుతుంది.

ఈ ఘర్షణలు ప్రారంభమై ఏడాది పూర్తయ్యింది.


ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టడుకుతుంది. ఈ ఘర్షణలు ప్రారంభమై ఏడాది పూర్తయ్యింది. ఈక్రమంలో ఇజ్రాయెల్ మాజీ ప్రధాని ఎహుద్ ఓల్మెర్ట్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ముంగించాలనే పిలుపునకు భారత ప్రధాని నరేంద్ర మోదీ మద్దతు ఇస్తారని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఓ మీడియా సంస్థకు మిగతా 2లో

## ఇదీ చంద్రబాబు మార్క్ పాలన



- కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు చెల్లించడం లేదన్న విజయసాయిరెడ్డి
- రూ. 400 కోట్లు ఇస్తున్నట్టు ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్న సాయిరెడ్డి
- జీవో విడుదలైనా.. నిధులు మాత్రం హుళక్కి అయ్యాయని విమర్శ

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు.




- తెలంగాణలో పార్టీ బలోపేతంపై చంద్రబాబు ఫోకస్!
- 2028 ఎన్నికల్లో పోటీ చేసే దిశగా అడుగులు
- అవసరమైతే బల్దియా ఎన్నికల్లో పోటీ చేయాలని ఎత్తుగడ
- కూటమి కట్టనున్న బిజెపి, టిడిపి, జనసేన
- తాజాగా టిడిపి అధినేతను కలిసిన బిఆర్ఎస్ నేతలు
- టిడిపి గూటికి తిరిగి వస్తున్న పాత నేతలు



అమరావతి: తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలోపేతంపై టిడిపి అధినేత చంద్రబాబు ఫోకస్ పెట్టారు. ప్రత్యేక పరిస్థితుల్లో గతంలో పార్టీని వీడిన నేతలను తిరిగి టిడిపి గూటికి రప్పించేందుకు ఆయన వ్యూహ రచన చేస్తున్నట్లు తెలుస్తోంది. 2024 ఏపీ ఎన్నికల అనంతరం చంద్రబాబు తెలంగాణపై దృష్టి సారించారు. ఆ మేరకు పలు సందర్భాలలో పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ రాష్ట్ర టిడిపి నేతలతో సమావేశమయ్యారు. సమయం లభించిన ప్రతిసారి అక్కడికి వెళుతూ వారితో భేటీ అవుతున్నారు. తెలుగుదేశం పార్టీకి తిరిగి పూర్వ వైభవం తెచ్చేందుకు తనదైన వ్యూహాలను అమలు చేయడంపై టిడిపి అధినేత దృష్టి పెట్టారని స్పష్టమవుతుంది. ఏపీలో జరిగిన 2024 ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఏర్పడ్డాయి. ఆ ఎన్నికల్లో కూటమి తిరుగులేని విజయాన్ని నమోదు చేసింది.

## ఎవరైనా రూల్స్ పాటించాల్సిందే

మంత్రి పొన్నం కీలక నిర్ణయం.. రవాణాశాఖలో ఆ మార్పులు మోటారు వాహన చట్టంలో భాగంగా దేశంలో 28 రాష్ట్రాలు ఇప్పటికే సారథి వాహన్ పోర్టల్ అమలు చేస్తున్నాయన్నారు.

ఇంటర్ స్టేట్ రిలేషన్స్‌కు ఇబ్బంది వస్తుండడంతో క్షేత్ర స్థాయిలో ఆర్టీవో డీటీవోలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ కూడా సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నట్లు చెప్పారు.



హైదరాబాద్, : రవాణా శాఖలో రెండు మూడు సంస్కరణలు తీసుకువస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మోటారు వాహన చట్టంలో భాగంగా దేశంలో 28 రాష్ట్రాలు ఇప్పటికే సారథి వాహన్ పోర్టల్ అమలు చేస్తున్నాయన్నారు. ఇంటర్ స్టేట్ రిలేషన్స్‌కు ఇబ్బంది వస్తుండడంతో క్షేత్ర స్థాయిలో ఆర్టీవో డీటీవోలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ కూడా సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నట్లు చెప్పారు. జీవో 28 ద్వారా ఇది అమలు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో, మిగతా 2లో

## ఎగ్ పఫ్‌లకే రూ.మూడున్నర కోట్లు మింగేశారు



- వరద బాధితులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా సీఎం చంద్రబాబు పరిహారం అందించారని తెదేపా అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు.
- వైకాపా ప్రభుత్వం ఇచ్చిన దానికంటే ఐదారు రెట్లు అదనంగా ప్రయోజనం కల్పించామని చెప్పారు.

అమరావతి: వరద బాధితులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా సీఎం చంద్రబాబు పరిహారం అందించారని తెదేపా అధికార ప్రతినిధి

## హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం

సీఎం నాయబ్‌సింగ్ సైనీకి

ప్రధాని మోడీ అభినందనలు

2024 పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశంలో మొదటి సారి జరిగిన రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

ఈ క్రమంలో రెండు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ బీజేపీకీ వ్యతిరేకంగా వచ్చినప్పటికి ఓట్ల లెక్కింపుతో హర్యానా రాష్ట్ర ప్రజల నిర్ణయం బహిర్గతమైంది



2024 పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశంలో మొదటి సారి జరిగిన రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## తొలిసారి అసెంబ్లీకి

### జులానా నుంచి మాజీ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ గెలుపు

6 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలిచిన వినేశ్ ఫొగాట్

ప్రారంభంలో ఆధిక్యత ప్రదర్శించిన బీజేపీ అభ్యర్థి

ఏడో రౌండ్ నుంచి ఆధిక్యంలోకి వచ్చిన ఫొగాట్



హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జులానా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ రెజ్లర్ మిగతా 2లో

## కన్వీనర్ కోటాలో ఆ ర్యాంకులకు ఎంబీబీఎస్ సీట్లు రావడం చరిత్రలో ఇదే తొలిసారి..

## ఆ ఘనత కేసీఆర్‌దే



- వైద్య విద్యకు తెలంగాణను కేరాఫ్ అడ్రస్‌గా చేసిన ఘనత కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు.
- నీట్‌లో 3 లక్షలకు పైగా ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు కూడా కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు రావడం సంతోషించదగ్గ విషయమని చెప్పారు.

హైదరాబాద్: వైద్య విద్యకు తెలంగాణను కేరాఫ్ అడ్రస్‌గా చేసిన ఘనత కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు.

## దండగమారి పాలనలో పండుగపూట కూడా పస్తులే

ఆ రైతును నేనూ కలిశాను... నాపై కేసు పెడతారా డీజీపీ గారూ?

మూసీ లెక్కలు చెప్పేందుకే ఢిల్లీకి రేవంత్

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, కేసీఆర్‌ను పొగిడిన నల్గొండ జిల్లా రైతు

చిరుద్యోగుల చేతిలో డబ్బుల్లేక సరుకు కొనలేకపోతున్నారన్న కేటీఆర్

ఔట్ సోర్సింగ్ మొదలు గెస్ట్ లెక్చరర్స్ వరకు ఎవరికీ జీతాల్లేవన్న కేటీఆర్

ఒకటో తేదీనే జీతాలు ఇస్తామన్న మాటలు ఎక్కడకు పోయాయని ప్రశ్న



దండగమారి పాలనలో పండుగ పూట కూడా పస్తులేనంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఉద్యోగులకు వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని కేటీఆర్ పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన దసరా దగ్గరకు వచ్చినప్పటికీ ఉద్యోగుల చేతిలో డబ్బులు లేక సరుకులు కొనుగోలు చేయలేకపోతున్నారని రాసుకొచ్చారు.కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఐదారు నెలలుగా జీతాల్లేవ్... పంచాయతీ కార్మికులు... మున్సిపాలిటీ కార్మికులు... ఆసుపత్రి సిబ్బంది... హాస్టల్ వర్కర్స్... గెస్ట్ లెక్చరర్స్... ప్రతీ శాఖలోనూ వేతనాల్లేక చిరుద్యోగులు విలవిల్లాడుతున్నారని పేర్కొన్నారు. కుటుంబాలను నెట్టుకురావడానికి అప్పులు చేసి మిగతా 2లో

## కుల వృత్తులను ప్రోత్సహించడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం



రాష్ట్ర వ్యాప్తంగా కులవృత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ రాజ్యంలో 100శాతం సబ్సిడీతో ఉచిత చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా కులవృత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ రాజ్యంలో 100శాతం సబ్సిడీతో ఉచిత చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయం వద్ద ఎంపీ రఘురామ్ రెడ్డి, రాష్ట్ర ఫిషరీష్ చైర్మన్ సాయి, ఐటీసి చైర్మన్ మువ్వా విజయ్ బాబుతో కలిసి మిగతా 2లో

# ఎన్నికలను లైట్‌గా తీసుకోవద్దు

అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు.ఎన్నికల్లో అతివిశ్వాసం పనికిరాదని వ్యాఖ్యానించారు."ఎన్నికలు సమీపిస్తున్నాయి. వాటిని మనం తేలిగ్గా తీసుకోకూడదు. ఎప్పుడూ అతివిశ్వాసంతో ఉండకూడదనేది ఈ ఎన్నికలు నేర్పిన పాఠం. ప్రతి ఎన్నిక, ప్రతి స్థానం కఠినమైనదే. విజయం కోసం కష్టపడిపనిచేయాలి. అంతర్గత పోరు ఉండకూడదు" అని పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారు. ఆయన స్వంత రాష్ట్రం హరియాణాలో ఆప్ ఖాతా తెరవలేదు.హరియాణాలో భాజపా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా పయనిస్తోంది. ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్, ఆప్.. ఈ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడం వల్ల ఓట్లు చీలడం భాజపాకు లాభించిందనే చెప్పొచ్చు. ప్రభుత్వ వ్యతిరేకత తమకు కలిసివస్తుందని అంచనా వేసిన హస్తం పార్టీ ఆశలు తలకిందులయ్యాయి. చివరకు ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలు తారుమారయ్యాయి. ఇక త్వరలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ ఫలితాలతో ఆప్ అప్రమత్తంగా వ్యవహరించనుంది.

## మోదీజీ.. యుద్ధాన్ని ముగించాలని కోరుకుంటున్నాం

ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు.అంతర్జాతీయ నాయకులలో భారత ప్రధాని ముఖ్యమైన నాయకుడని ఓల్మెర్ట్ పేర్కొన్నారు. 'ఇజ్రాయెల్- హమాస్‌ల సమస్యను పరిష్కరించేందుకు భారత్ నుంచి మద్దతు అవసరం. భారత్ అపారమైన, ముఖ్యమైన అత్యంత గౌరవనీయమైన దేశం. యుద్ధ ముగింపునకు ఆ దేశ నాయకత్వం మాకు, పాలస్తీనియన్లకు అత్యంత అవసరం ' అని ఆయన పేర్కొన్నారు.యుద్ధం ముగించాల్సిన సమయం వచ్చిందన్నారు. గాజాలో యుద్ధాన్ని ఆపాలని ఇజ్రాయెల్ నిర్ణయించుకుంటుందని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. 'మేము హమాస్ సైనిక శక్తిని విచ్ఛిన్నం చేశాం. గాజాలోని అనేక సొరంగాలను ధ్వంసం చేశాం. ఇజ్రాయెల్‌కు చెందినవారు ఎంతోమంది ఇప్పటికీ హమాస్ చేతిలో బందీలుగా ఉన్నారు. వారిని తిరిగి తీసుకురావడానికి యుద్ధాన్ని ఆపవలసి వస్తే.. అది కచ్చితంగా చేయాలి' అని ఆయన వెల్లడించారు.గత ఏడాది అక్టోబరు 7న హమాస్ దక్షిణ ఇజ్రాయెల్‌పై భీకర దాడులు చేశారు. ఈ దాడుల్లో 1,200 మంది మృత్యువాత పడగా.. 250 మంది బందీలుగా తీసుకెళ్లారు. ఈ దాడులకు ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు ప్రారంభించింది. వీటిలో 42 వేల మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందగా.. రెండు మిలియన్ల మంది నిరాశ్రయులయ్యారని గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది.

# ఇదీ చంద్రబాబు మార్క్ పాలన

చంద్రబాబు ప్రభుత్వం జీతాలు కూడా చెల్లించడం లేదని ఆయన విమర్శించారు. రూ. 400 కోట్లు ఇస్తున్నట్టు ప్రభుత్వం జీవో విడుదల చేసిందని... ఈ విషయాన్ని కుల మీడియా ఫ్రంట్ పేజీలో తాటికాయంత అక్షరాలతో రాసిందని అన్నారు. టీవీల్లో రోజంతా బ్రేకింగ్ న్యూస్ లు నడిచాయని చెప్పారు. జీవో విడుదలైనా... నిధులు మాత్రం హుళక్కి అయ్యాయని విజయసాయి దుయ్యబట్టారు. చంద్రబాబు కుతంత్రాలు అలాగే ఉంటాయని విమర్శించారు. సమగ్ర శిక్షణలో 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు 2 నెలలుగా జీతాలు లేవని అన్నారు. ప్రాణాలు రక్షించే 108, 104లో పని చేసే 6,500 మందికి జులై నుంచి నయా పైసా విదల్చలేదని చెప్పారు. వీరే కాదు అనేక డిపార్టుమెంట్లలో వేల మంది చిరుద్యోగుల జీవితాల్లో దసరా, దీపావళి పండుగలు వస్తున్నా... చిమ్మ చీకట్లు తొలగిపోలేదని అన్నారు. 'ఇదీ చంద్రబాబు మార్కు పాలన... దీన్ని మార్పు అనాలంట' అంటూ ఆయన ఎద్దేవా చేశారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై సెటైరికల్ కామెంట్స్ చేశారు వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి. సూపర్ సిక్స్ ఇస్తే ఏంటి? ఇవ్వకపోతే ఏంటి? మనకు కావాల్సింది రాష్ట్రాన్ని దోచుకోవడం అంటూ ఘాటు విమర్శలు చేశారు. కులం, మతం అంటూ అగ్గి రాజేసి అందులో చలి కాచుకోవాలి అంటూ కామెంట్స్ చేశారు.వైఎస్సార్‌సీపీ ట్విట్టర్ వేదికగా..చంద్రబాబు నైజం ... సూపర్ సిక్స్ ఇస్తే ఏమి, ఇవ్వకపోతే ఏమి నిత్యావసర వస్తువులు రేట్లు పెరిగితే మనకేంటి, పెరగకపోతే మనకేంటి టమాటా 100 అయితే మనకేంటి, 200 అయితే మనకేంటి... ఇసుక టన్ను 2000 అయితే మనకేం, 4000 అయితే మనకేంటి మరో 4 సంవత్సరాల తర్వాత ప్రజలకి దొంగహామీలిచ్చి, మభ్యపెట్టి, మోసగించి, ఓట్లు వేయించుకోవచ్చు! మనకి కావాల్సింది రాష్ట్రాన్ని దోచుకోవడం, కులం, మతం అంటూ అగ్గి రాజేసి అందులో చలి కాపుకోవడమే అంటూ విమర్శించారు.

## ఎగ్ పఫ్‌లకే రూ.మూడున్నర కోట్లు మింగేశారు

కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. వైకాపా ప్రభుత్వం ఇచ్చిన దానికంటే ఐదారు రెట్లు అదనంగా ప్రయోజనం కల్పించామని చెప్పారు.పరిహారం పంపిణీపై వైకాపా చేస్తున్న దుష్ప్రచారంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పట్టాభి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో వరదలు వస్తే బాధితులకు గరిష్ఠంగా రూ.4వేల పరిహారం మాత్రమే ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వంలో నీటమునిగిన ఇళ్లకు రూ.25వేల సాయం అందించారని చెప్పారు. వరద బాధితులకు ఎంత ఖర్చయిందో చెబుతున్నామన్నారు. ఏమీ దాచుకోమని.. చివరి వరకు దేనికి ఎంత ఖర్చుచేశామో స్పష్టంగా వెల్లడిస్తామని చెప్పారు."సచివాలయ భవనాలకు రంగుల కోసం గతంలో జగన్ ప్రభుత్వం రూ.3వేల కోట్లు తగలేసింది. సర్వేరాళ్లపై జగన్ బొమ్మకు రూ.700 కోట్లు, రుషికొండ ప్యాలెస్ పేరుతో రూ.600 కోట్లు, సాక్షిలో ప్రకటనలకు రూ.500 కోట్లు ఖర్చు చేశారు. ఎగ్ పఫ్‌లకే రూ.మూడున్నర కోట్లు మింగేశారు. ఇలా రంగులు, ప్రచార పిచ్చికి రూ.4,800 కోట్లు తగలేశారు. ప్రజలు కష్టాల్లో ఉంటే జగన్ ఏనాడైనా పరామర్శించారా?వరద బాధితులకు రూ.కోటి ఇస్తానని సెప్టెంబర్ 4న ప్రకటించారు.. ఇప్పటి వరకూ దిక్కులేదు." అని పట్టాభి వ్యాఖ్యానించారు.

# తొలిసారి అసెంబ్లీకి

వినేశ్ ఫొగాట్ విజయం సాధించారు. సమీప బీజేపీ అభ్యర్థి యోగేశ్ కుమార్‌పై 6,015 ఓట్ల మెజార్టీతో గెలిచారు. మొదటి ఆరు రౌండ్లలో బీజేపీ అభ్యర్థి ముందంజలో ఉన్నారు. ఆ తర్వాత నుంచి ప్రతి రౌండ్‌లోనూ వినేశ్ ఫొగాట్ మెజార్టీ పెరుగుతూ వచ్చింది.ఆరో రౌండ్ ముగిసే సమయానికి వినేశ్ ఫొగాట్ 1,200 ఓట్ల వెనుకంజలో ఉన్నారు. అయితే 7వ రౌండ్‌లోకి వచ్చేసరికి వినేశ్ ఫొగాట్ 38 ఓట్ల ఆధిక్యంలోకి వచ్చారు. ఆ తర్వాత ఆమె మెజార్టీ క్రమంగా పెరుగుతూ వచ్చింది. కాగా, జులానా అసెంబ్లీ స్థానంలో వినేశ్ ఫోగాట్ గెలవడం ఓ విశేషమైతే, ఈ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ 19 ఏళ్ల తర్వాత చేజిక్కించుకోవడం మరో విశేషం. వినేశ్ ఫొగాట్ విజయం సాధించడంతో మరో రెజ్లర్ బజరంగ్ పునియా అభినందనలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. విజయం సాధించిన భారత పుత్రిక వినేశ్ ఫొగాట్‌కు అభినందనలు... ఇది కేవలం జులానా సీటుకు సంబంధించిన పోటీ కాదు, అలాగే మూడు నాలుగు పార్టీల మధ్య పోరు కాదని పేర్కొన్నారు. ఈ పోరు బలమైన అణిచివేతశక్తులతో జరిగిన పోరు అని పేర్కొన్నారు. ఈ పోరులో వినేశ్ ఫొగాట్ గెలిచిందని రాసుకొచ్చారు.హర్యానా అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ అభ్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తోంది. క్షణక్షణం.. రౌండ్ రౌండ్ అధిక్యాలు తారుమారు అవుతుండటంతో తుది గెలుపు ఎవరిదో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి నెలకొంది. చాలా చోట్ల బీజేపీ, కాంగ్రెస్ మధ్య నువ్వానేనా అన్నట్లు పోటీ కొనసాగుతోంది.తాజాగా భారత రెజ్లర్, కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వినేశ్ ఫొగట్ హర్యానా ఎన్నికల్లో విజయం సాధించారు. జులానా నియోజవర్గంలో తమ ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి యోగేష్ కుమార్‌పై 5763 ఓట్ల తేడాతో వినేశ్ పైచేయి సాధించారు. తొలి నుంచి లీడ్‌లో కొనసాగిన రెజ్లర్ వినేష్ ఫోగట్.. మధ్యలో వెనుకంజలోకి వెళ్లారు. ఆ తర్వాత మళ్లీ పుంజుకొని విజయాన్ని ఆమె ఖాతాలో వేసుకున్నారు.

### కుల వృత్తులను ప్రోత్సహించడమే

# ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. భారీ వరదల వల్ల మత్యకారులు తీవ్రంగా నష్ట పోయారని, మత్యకారులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం తీరుస్తుందని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ప్రజలు కోరి తెచ్చుకున్న ప్రభుత్వంలో పేదోడి ముఖంలో చిరునవ్వు చూడటమే లక్ష్యమన్నారు. వరదల వల్ల ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్న వారికి త్వరలోనే ఇళ్లు ఇస్తామని స్పష్టం చేస్తూ అదే వేదిక నుంచి కూసుమంచి తహసీల్దార్ ను వరద బాధిత కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మీరు ఏ విశ్వాసంతో అయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారమిచ్చారో అదే విశ్వాసంతో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని మంత్రి పేర్కొన్నారు.ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ 1700 హెక్టార్ల విస్తీర్ణంను గత పూర్వ వైభవం తెచ్చే విధంగా మంత్రి పొంగులేటి సహకారంతో కృషి చేస్తామన్నారు. కేంద్రంతో ఇటు రాష్ట్రంతో మాట్లాడి వరద తాకిడికి నష్టపోయిన కుటుంబాలను ఆదుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీజ, మత్స్యశాఖ చైర్మన్, ఫిషరీస్ అధికారులు, ఆర్డివో,జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, తహసీల్దార్ సురేష్ కుమార్,ఎంపీ ఓ రామచంద్రరావు, మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్,నాయకులు బజ్జూరు వెంకట్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, చాట్ల పరుశరామ్, తదితరులు పాల్గొన్నారు.

# హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం

ఈ క్రమంలో రెండు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ బీజేపీకీ వ్యతిరేకంగా వచ్చినప్పటికి ఓట్ల లెక్కింపుతో హర్యానా రాష్ట్ర ప్రజల నిర్ణయం బహిర్గతమైంది.ఎవరూ ఊహించని విధంగా హర్యానలో బీజేపీ 50 కంటె ఎక్కువ స్థానాల్లో లీడ్‌లో కొనసాగుతుంది. ఇందులో ఇప్పటికే 38 స్థానాల్లో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో గతంలో కంటే ఈ సారి బీజేపీ మరో 11 స్థానాలు ఎక్కువ దక్కించుకుంది. ఈ విజయంపై ప్రధాని మోడీ స్పందించారు.హర్యానాలో 50 కంటే ఎక్కువ స్థానాలు సాధిస్తున్నందుకు.. పార్టీ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా.. హర్యానా సీఎం నాయబ్‌సింగ్‌కి ఫోన్ చేసిన ప్రధాని మోడీ..సీఎం నాయబ్‌సింగ్‌కి అభినందనలు తెలిపారు. మరోపక్క జమ్మూ కాశ్మీర్ లో కూడా బీజేపీ ఎవరు ఊహించని విధంగా పుంజుకుంది. టీడీపీతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లగా.. బీజేపీ గత ఎన్నికల్లో సాధించిన 25 సీట్ల కంటే ప్రస్తుతం.. మరో నాలుగు కలుపుకుని మొత్తం 29 స్థానాల్లో ముందంజలో కొనసాగుతుంది.

# తెలంగాణలో పార్టీ బలోపేతంపై చంద్రబాబు ఫోకస్!





అదే వ్యూహాన్ని తెలంగాణలో 2028 లో జరగనున్న ఎన్నికలలో అమలు చేయాలని, తద్వారా అధికారాన్ని చేజిక్కించుకోవాలని కూటమి పావులు కదుపుతున్నట్టు తెలుస్తోంది. ఒకానొక సందర్భంలో ఏపీ ఎన్నికల అనంతరం జనసేనాని పవన్ కళ్యాణ్ తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో ఏపీలోని కూటమి పోటీ చేస్తుందని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. బిజెపి అధిష్టానం సైతం వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఎన్డీఏ కూటమి అధికారమే లక్ష్యంగా పక్కా ప్లాన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తోంది.

2014లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టడంతో తెలంగాణలో తెలుగుదేశం పార్టీపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టలేకపోయారు. ఫలితంగా 2014 ఎన్నికల్లో గెలిచిన 15 మంది ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా జారిపోయారు. మెజారిటీగా అప్పుడు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీలోకి చేరిపోయారు. దాంతో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ దాదాపు కనుమరుగయింది. అక్కడ తెలుగుదేశం పార్టీ కేడర్ ఉన్నప్పటికిని పార్టీని బలోపేతం చేయడంలో చంద్రబాబు విఫలమయ్యారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న ఎల్ రమణ కూడా పార్టీ రాయించారు ఆ తర్వాత బక్కిన నరసింహులు, కాసాని జ్ఞానేశ్వర్ టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా వ్యవహరించారు. వారు కూడా చేజారి పోయారు. దాంతో పార్టీ పరిస్థితి దయనీయంగా మారింది. కాసాని జ్ఞానేశ్వర్ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న సందర్భంలో ఖమ్మంలో భారీ టిడిపి బహిరంగ సభ నిర్వహించారు. దాంతో మళ్లీ పార్టీకి పూర్వ వైభవం తెచ్చే ప్రయత్నం జరిగింది. ఆ ఆశ కూడా ఆవిరైపోయింది.

2024 సార్వత్రిక ఎన్నికలలో టిడిపి, జనసేన, బిజెపి లతో కూడిన కూటమి ఆంధ్రప్రదేశ్ లో తిరుగులేని విజయం సాధించింది. ఇదే కూటమి తెలంగాణలో కూడా 2028 ఎన్నికలలో బరిలోకి దిగనుంది. త్వరలో జరగబోయే హైదరాబాద్ మహానగర పాలక సంస్థ ఎన్నికల నుంచి కూటమి బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే టిడిపి అధినేత చంద్రబాబు పలు దఫాలు తెలంగాణ టిడిపి నేతలతో సమావేశం అయ్యారు. అక్కడ పార్టీని బలోపేతం చేసేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా త్వరలోనే తెలంగాణలో పర్యటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇదివరకే బిజెపి తెలంగాణలో క్రమంగా పుంజుకుంది.

**చంద్రబాబును కలిసిన పాత నేతలు**

రాష్ట్ర విభజన అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో టిడిపిని వీడి కీలక నేతలు ఇతర పార్టీలలో చేరిపోయారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం, అదే సందర్భంలో అదే కూటమి తెలంగాణలో కలిసి ముందుకు సాగాలని నిర్ణయించడంతో పాత టిడిపి నేతలు ఒక్కొక్కరు చంద్రబాబు కు టచ్ లోకి వస్తున్నారు. తీగల కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, రెండు రోజుల క్రితం చంద్రబాబును కలిశారు. తీగల కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

బిఆర్ఎస్ నేత మల్లారెడ్డి తన కుటుంబంలో జరుగుతున్న వివాహ వేడుకకు ఆహ్వానించేందుకు వెళ్లాలని చెప్పుకొచ్చారు. రాజకీయపరమైన అంశం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇతర పార్టీలలోకి వెళ్లి ఎలాంటి పదవులు లేని పాత టిడిపి నేతలు క్రమంగా చంద్రబాబుతో టచ్ లోకి వస్తున్నారు. 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే అవకాశం కనిపిస్తుండటంతో ఇతర పార్టీలలోని నేతలు కూడా కూటమిలోని ఏదో ఒక పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు.

# దండగమారి పాలనలో పండుగపూట కూడా పస్తులే

నానా తిప్పలు పడుతున్నారని రాసుకొచ్చారు.ఒకటో తేదీనే జీతాలు ఇస్తామని పలికిన ప్రగల్భాలు ఎటు పోయాయని నిలదీశారు. దసరా దగ్గరకు వచ్చినప్పటికీ సరుకులు కొనడానికి ఉద్యోగుల చేతిలో నయాపైసలు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో పెడితే బతుకుబండి ఎలా నడుస్తుందని ప్రశ్నించారు.కాంగ్రెస్ 10 నెలల పాలనలో తెచ్చిన రూ.80 వేల కోట్ల అప్పులు ఎక్కడకు పోయాయో చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం చిరుద్యోగులు, చిన్న జీతాల కార్మికుల అవస్థలను దృష్టిలో ఉంచుకొని వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఆ రైతును నేను కూడా కలిశాను... అతనితో మాట్లాడాను... మరి నాపై కూడా కేసు పెడతారా డీజీపీ గారూ? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అనవసరంగా గెలిచిందని, కేసీఆర్ గెలవాల్సిందని నల్గొండ జిల్లాలోని ముషంపల్లి గ్రామానికి చెందిన రైతు మల్లయ్య అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను జర్నలిస్ట్ గౌతమ్ పోతగోని తన యూట్యూబ్ ఛానల్లో పోస్ట్ చేశాడు. దీంతో పోలీసులు ఆ జర్నలిస్ట్‌పై కేసు పెట్టారు.ఈ ఘటనపై కేటీఆర్ స్పందించారు. అసలు ఈ వీడియోలో తప్పు ఏముందని డీజీపీని ప్రశ్నించారు. జర్నలిస్ట్ గౌతమ్ గౌడ్‌పై కేసు ఎందుకు నమోదు చేశారని నిలదీశారు. నేను కూడా ముషంపల్లిలో రైతు మల్లయ్యను కలిశానని, అతనితో మాట్లాడానని వెల్లడించారు. అలాంటప్పుడు నాపై కూడా కేసు



పెడతారా? అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

వీడియోలో ఏముంది?

కేసీఆర్ గెలిస్తేనే మాకు బుక్కెడు బువ్వ దొరుకుతుందని, లేకుంటే కంపలో పడి చచ్చిపోయినట్లేనని రైతు మల్లయ్య అన్నారు. కేసీఆర్ సార్ ఎక్కడ ఉన్నా రావాలన్నారు. ఇప్పుడు మాత్రం నీళ్లు లేక... కరెంట్ లేక వ్యవసాయం లేదని, దీంతో చావాలనిపిస్తోందన్నారు. ప్రస్తుత పాలనలో రైతుబంధు రావడం లేదన్నారు. కేసీఆర్ ఎక్కడున్నా రావాలని, ఆయనకే ఈసారి ఓటు వేస్తామన్నారు. మూసీ ప్రాజెక్టు మూ టల లెక్కలు చెప్పేందుకే సీఎం రేవంత్‌రెడ్డి హస్తిన పర్యటనలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పేదల గూడు చెదరగొట్టేందుకు ఢిల్లీలో తన బాస్‌లతో మంతనాలు చేస్తున్నారని మండిపడ్డారు. పదినెలల పాలనలో 23మార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం రాష్ట్రానికి తెచ్చిన నిధులు, చేసిన మేలు ఏమిటో చెప్పాలన్నారు. ఈ మేరకు సోమవారం కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యధిక పర్యాయాలు ఢిల్లీకి వెళ్లిన సీఎంగా రేవంత్ రికార్డు సృష్టిస్తున్నారని అన్నారు.సీటు కాపాడుకునేందుకే: అధిష్టానం మెప్పు కోసం తరచూ ఢిల్లీకి వెళుతున్న సీఎం రేవంత్ తన బాస్ లకు జై కొట్టి సీటును కాపాడుకునే ప్రయత్నాల్లో ఉన్నాడని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ పాలనపై కాంగ్రెస్ అధిష్టానం సంతృప్తిగా లేనందునే పదేపదే ఢిల్లీకి పిలిచి ఆయనకు చివాట్లు పెడుతోందన్నారు. సీఎం ఢిల్లీ పర్యటన తీరు చూస్తే ఐదేళ్లలో ఆయన 125 మార్లు ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే ఢిల్లీకి గులాంగిరీ తప్పదని గతంలో తాము చెప్పిందే వాస్తవమవుతోం దన్నారు. నిధులు తెస్తానంటూ మోసగిస్తున్నాడు: కేంద్రంలోని పెద్దలను ఒప్పించి రాష్ట్రానికి నిధులు తెస్తానంటూ నమ్మబలుకుతున్న రేవంత్ ఇప్పటి వరకు రాష్ట్రానికి తెచ్చిన నిధుల లెక్క తేల్చాలన్నారు. కేంద్ర బడ్జెట్‌తోపాటు ఇటీవల వరద సాయంలో తెలంగాణకు కేంద్రం తీవ్ర అన్యాయం చేసిందని చెప్పారు.

### కన్వీనర్ కోటాలో ఆ ర్యాంకులకు ఎంబీబీఎస్ సీట్లు రావడం

# చరిత్రలో ఇదే తొలిసారి.. ఆ ఘనత కేసీఆర్‌దే

నీట్‌లో 3 లక్షలకు పైగా ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు కూడా కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు రావడం సంతోషించదగ్గ విషయమని చెప్పారు. బీసీ ఏ కేటగిరిలో 3.35 లక్షల ర్యాంకు వచ్చిన విద్యార్థికి, ఎస్సీ కేటగిరీలో 3.11 లక్షల ర్యాంకు, ఎస్టీ కేటగిరీలో 2.89 లక్షల ర్యాంకు, బీసీ బీలో 2.27 లక్షలు, బీసీ సీలో 3.14 లక్షలు, బీసీ డీలో 2.13 లక్షలు, బీసీ ఈలో 2.24 లక్షల ర్యాంకులు సాధించిన వారికి ఎంబీబీఎస్ సీట్లు రావడం చరిత్రలో ఇదే మొదటిసారని తెలిపారు. కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.మారుమూల ప్రాంతాలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని చేరువ చేయడం, తెలంగాణ బిడ్డలు డాక్టర్ కావాలనే కలను స్వరాష్ట్రంలోనే ఉండి సుసాధ్యం చేసుకోవాలని జిల్లాకు ఒక మెడికల్ కాలేజిని కేసీఆర్ ఏర్పాటు చేశారన్నారు. గత పదేండ్ల కాలంలో రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 5 నుంచి 34కు పెరిగాయని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు కలిపి మొత్తం మెడికల్ కాలేజీల సంఖ్య 20 నుంచి 60కి చేరాయన్ని వెల్లడించారు. దీంతో రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 2850 నుంచి 8315లకు పెరిగిందని, ఎంబీబీఎస్ చదవాలనుకునే విద్యార్థులకు అవకాశాలు



గణనీయంగా పెరిగాయన్నారు."కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు. మూడు లక్షల పైగా ర్యాంకులు వచ్చిన తెలంగాణ విద్యార్థులకు కూడా కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు రావడం సంతోషించదగ్గ విషయం. బీసీ-ఏ కేటగిరిలో 3.35 లక్షల ర్యాంకు వచ్చిన విద్యార్థికి, ఎస్సీ కేటగిరీలో 3.11 లక్షల ర్యాంకు వచ్చిన విద్యార్థికి, ఎస్టీ కేటగిరీలో 2.89 లక్షల ర్యాంకు, బీసీ-బి లో 2.27 లక్షలు, బీసీ-సీ లో 3.14 లక్షలు, బీసీ-డి లో 2.13 లక్షలు, బీసీ-ఈ లో 2.24 లక్షల గరిష్ట ర్యాంకులు సాధించిన వారికి ఎంబీబీఎస్ సీట్లు రావడం చరిత్రలో ఇదే మొదటిసారి.మారుమూల ప్రాంతాలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని చేరువ చేయడం, తెలంగాణ బిడ్డలు డాక్టర్ కావాలనే కలను స్వరాష్ట్రంలోనే వుండి సుసాధ్యం చేసుకోవాలని కేసీఆర్ గారు జిల్లాకు ఒక మెడికల్ కాలేజి ఏర్పాటు చేశారు. కేసీఆర్ పాలనలో గడిచిన పదేళ్ల కాలంలో రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 5 నుంచి 34కు పెరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కలిపి మొత్తం మెడికల్ కాలేజీల సంఖ్య 20 నుంచి 60కి చేరాయి.వైద్య విద్యకు తెలంగాణను కేరాఫ్ అడ్రస్ గా చేసిన ఘనత కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి దక్కుతుంది. దీంతో తెలంగాణలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 2850 నుంచి 8315లకు పెరిగి, ఎంబీబీఎస్ చదవాలనుకునే విద్యార్థులకు అవకాశాలు గణనీయంగా పెరిగాయి. వైద్య విద్య కోసం చైనా, ఉక్రెయిన్, రష్యా, ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయింది. రాష్ట్రంలో పెరిగిన మెడికల్ సీట్లను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని, తెలంగాణాలో ఉంటూ వైద్య విద్య చదివి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాను." అంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.

# ఎవరైనా రూల్స్ పాటించాల్సిందే



దేశంలో వాహనాలకు సంబంధించి 15 సంవత్సరాలు మనం వాడే వాహనాలు , 8 సంవత్సరాలు ప్రైవేట్ వాహనాలు స్క్రాపింగ్ పాలసీ తీసుకురావడం జరిగిందన్నారు.

**యునిసెఫ్ సహకారంతో...**

కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అమలవుతున్న పాలసీలు అధ్యయనం చేసి ఇక్కడ అమలు చేసే దానిపై జీవో తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. వాహనాల చెకింగ్‌కు సరైన విధానం అమలు జరగడం లేదని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ తీసుకొస్తున్నామన్నారు. ఒక్కో సెంటర్‌కు రూ.8 కోట్లు ఖర్చు అవుతుందని... రాష్ట్రంలో 32 సెంటర్లు తీసుకొస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా సంవత్సరానికి లక్షా 60 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని తెలిపారు.తెలంగాణలో కూడా రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలుపై ప్రత్యేక నిబంధనలు తీసుకొస్తున్నామన్నారు. రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కలిస్తున్నామని చెప్పారు. వచ్చే నెలలో రోడ్డు సేఫ్టీ మంత్ ఉందని.. సిగ్నల్, జీబ్రా క్రాసింగ్ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటి వరకు 8 వేల లైసెన్స్2లు రద్దు చేయబడ్డాయన్నారు.

**ఎవరైనా రూల్స్ పాటించాల్సిందే..**

"ప్రాణంపోతుంది.. ప్రాణం నుంచి రక్షించుకోవడానికి సుప్రీం కోర్టు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నాం.. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే డ్రైవింగ్ లైసెన్స్ పొందే అవకాశం ఉండదు. వాహనాలు కొనుక్కున్నా... వారి పేరు మీద నమోదు చేసుకునే అవకాశం ఉండదు. ప్రాణ నష్టాన్ని అవేర్నెస్ క్రియేట్ చేయడం చిన్న పిల్లల స్థాయి నుంచి ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు తీసుకోవాలి. ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ వాహనాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. కొత్తగా 113 మంది వెహికిల్ ఇన్స్పెక్టర్లు నియామకాలు పూర్తి చేసుకొని విధుల్లోకి రాబోతున్నారు.. వారిని మరింతగా ఉపయోగించుకుంటాం. ఆర్టీసీలో ఎంవీఐ రూల్స్ అమలు అవుతున్నాయి. ఎక్కడ ఇబ్బంది లేదు. జీహెచ్ఎంసీలో ఉన్న వాహనాలు అయినా ఏదైనా రూల్స్ పాటించాల్సిందే. ప్రభుత్వ వాహనాలకు కూడా నిబంధనలు వర్తిస్తాయి.. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన రవాణా శాఖ అంశాలు ఇరు రాష్ట్రాల అధికారులు చర్చిస్తారు. టీఎస్ నుంచి టీజీకి మారినప్పుడు.. టీఎస్ వాహనాలు మళ్లీ టీజీగా మారుతాయని చెప్పలేదు. కొత్త వాహనాలు టీజీగా వస్తున్నాయి. నిబంధనలు ఉల్లఘించి వాహనాలు లైసెన్స్ రద్దు అయితే వాళ్ళు వాహనాలు కొనడానికి ఉండదు.. వాహనాలు నడపడానికి ఉండదు. మా డిపార్ట్‌మెంట్ నుంచే కాకుండా యూనిసెఫ్ వారితో కూడా అవగాహన కల్పిస్తున్నాం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# పలు వార్డులలో బోర్ మోటర్లు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్



ఎల్లారెడ్డి(శుభోదయం న్యూస్ ):- పట్టణంలోని రెండవ ,మూడవ వార్డులలో నూతనంగా వేసిన బోర్లలో మోటర్లు బిగించి కాలనీవాసులకు ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు నీటి వసతి కల్పించినట్లు మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్ తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నీలకంఠం, కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, రఫీక్, సాయిలు, శ్రీనివాస్, పోచయ్య,తిరుపతి, తదితరులు ఉన్నారు.

# హైమాస్ లైట్లకు మరమ్మత్తులు



ఎల్లారెడ్డి (శుభోదయం న్యూస్ ):- పట్టణంలోని ఫైర్ స్టేషన్, పోలీస్ స్టేషన్ ,గాంధీ చౌక్ ,డైలీ మార్కెట్ ,మున్సిపల్ కార్యాలయం, అంబేద్కర్ చౌరస్తా ప్రాంతాలలో ఏర్పాటుచేసిన హైమాస్ లైట్లకు మరమ్మతులు చేయించడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ తెలిపారు . తాను పదవి చేపట్టినఐదు రోజుల్లోనే హైమాస్లైట్లకు పరిశీలించి వాటికి మరమ్మతులు చేయించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, కౌన్సిలర్లు నీలకంఠం,కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ ,విద్యాసాగర్ ,తిరుపతి ,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం చేసిన ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పద్మ శ్రీకాంత్



ఎల్లారెడ్డి (శుభోదయం న్యూస్ ):- పట్టణ కేంద్రంలో బుధవారం మారెడ్డి రజిత వెంకట్రాం రెడ్డి లను మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కౌన్సిలర్లతో కలిసి సన్మానించారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ను కలిసి శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, కౌన్సిలర్లు నీలకంఠం, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, విద్యాసాగర్, తిరుపతి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూంపల్లి లో హిందూసేన యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





కామారెడ్డి జిల్లా(శుభోదయం న్యూస్ ):- సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో హిందూసేన దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా దుర్గామాత వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు తండోపతండాలుగా వచ్చి దుర్గామాతను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సేన యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తు బొత్తు ఆడుతున్న వారిని పట్టుకున్న లింగంపేట ఎస్ఐ అరుణ్



లింగంపేట (శుభోదయం న్యూస్ ): మండలంలోని శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలో కొంతమంది డబ్బులు పెట్టి చిత్తుబొత్తు ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా ఎస్ఐ అరుణ్, పోలీస్ సిబ్బంది, కానిస్టేబుల్స్ రాజు, రమేష్, కిరణ్ లు కలిసి వెళ్లి రైడ్ చేసారు.చేయగా అక్కడ కొంతమంది బొమ్మ బొరుసు ఆడుతూ కనబడగా వారిలో నుండి నలుగురిని పట్టుకొనగా మరొక్క నలుగురు అక్కడి నుండి తప్పించుకొని పారిపోయినారు.నేరస్తుల నుండి 7700/- రూపాయల నగదు మరియు ఆరు మోటార్ సైకిల్ లు, ఐదు సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ అరుణ్ తెలిపారు.

# ఎల్లాపూర్ లో అన్నదాన కార్యక్రమం





పాపన్నపేట, (శుభోదయం న్యూస్): దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో బుధవారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఉదయం వేద పండితులు కృష్ణ ఆధ్వర్యంలో హెూమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమానికి సందిరి వెంకట్ రెడ్డి దాతగా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేవిశరన్నవరాత్రి ఉత్సవ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్ రావు దంపతులు



పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గోకుల్ షెడ్ లో నిర్వహిస్తున్న పూజ కార్యక్రమంలో



బుధవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దంపతులు పాల్గొన్నారు.రాజగోపురంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సరస్వతి మాతగా దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చింది.ఇందులో భాగంగా ఆలయ ఈవో చంద్రశేఖర్,నాయకులు ప్రభాకర్ రెడ్డి,శ్రీకాంత్ అప్ప,గోవింద్ నాయక్,ప్రశాంత్ రెడ్డి,ఆకులశ్రీనివాస్,గౌస్,శ్రీకాంత్ రెడ్డి,నిటలాక్షప్ప తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి నవరాత్రుల సందర్భంగా మాదారం గ్రామంలో - కూచిపూడి నాట్యం ప్రదర్శించిన - విద్యార్థులు



పరిగి, (శుభోదయం న్యూస్): పరిగి మండలం మాదారం గ్రామంలో అమ్మవారి నవరాత్రుల సందర్భంగా శ్రీ దుర్గ మాత అమ్మవారి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి తెలుగు సంస్కృత నృత్యం కూచిపూడి,భరతనాట్యం,కార్యక్రమాన్ని నిర్వహించారు.సంస్కృత నృత్యంలో శిక్షణ పొందిన పరిగి పట్టణానికి చెందిన విద్యార్థులు,ఈ కార్యక్రమంలో పాల్గొని వారి కూచిపూడి,భరతనాట్యం,నృత్య ప్రదర్శనతో గ్రామస్తులను ఆకర్షింప చేశారు.ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం గ్రామ పెద్దలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు శాలవులతో సన్మానించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రామ పెద్దలు ప్రజలు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ గ్రామం లో బోనమ్మ ఆలయంలో చిన్నారుల కు అక్షరాభ్యాసం....



దోమ, (శుభోదయం న్యూస్): పరిగి నియోజకవర్గం,దోమ మండలం,మోత్కూర్ గ్రామంలో బోనమ్మ ఆలయంలో దుర్గ మాత నవరాత్రి ఉత్సవాల భాగంగా నేడు సరస్వతి అవతారం సందర్భంగా ఆలయంలో పూజ చేసి,గ్రామంలోని చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేయించి తీర్థ ప్రసాదాలు అందించిన దేవాదాయ కమిటీ చైర్మన్ రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో పురోహితులు శ్రీకాంత్, మేడిశెట్టి మల్లేష్,వారాల భాస్కర్, గెరిగెంటి కృష్ణయ్య,కటికే మల్లేష్,ఆనంద్, లింగయ్య,దోమ నర్సింలు,మోగులయ్య, జనగామ మల్లేష్, జీడి శంకరయ్య,సీత్వ నర్సింలు, అమర్నాథ్ రెడ్డి,శివ కుమార్, రాఘవేందర్,చంద్ర శేఖర్, యాదయ్య,చెన్నకేశవులు, సారంగి,అంజిలయ్య, వెంకటయ్య,యాదగిరి,రవి కుమార్,శివప్రసాద్,నరేష్, నర్సింలు,ఆంజనేయులు, దేవాదాయ కమిటీ సభ్యులు,చిన్నారుల తలిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గౌతమి నగర్ లో అనుమతి లేని కట్టడాలను కూల్చి వేసిన రామగుండం నగరపాలక సంస్థ





రామగుండం: (శుభోదయం న్యూస్) : గౌతమి నగర్ లో అనుమతి లేని కట్టడాన్ని రామగుండం నగర సంస్థ కూల్చివేసింది. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఆదేశాల మేరకు రామగుండం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బంది బుధవారం ఉదయం గౌతమి నగర్ లోని ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలో పర్లపెల్లి సందీప్ అనే వ్యక్తి నిర్మిస్తున్న అనధికార కట్టడాన్ని కూల్చివేశారు. నోటీస్ జారీ చేసినప్పటికీ సదరు భవన నిర్మాణ యజమాని స్పందించలేదని పట్టణ ప్రణాళికా విభాగం ఎ సి పి శ్రీధర్ ప్రసాద్ , టి పి ఎస్ నవీన్ తెలిపారు. నగర పాలక సంస్థ అనుమతి పొందిన తరువాతనే భవన నిర్మాణాలు చేపట్టాలని వారు సూచించారు.

## ఆర్ ఎఫ్ సి ఎల్ ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న

# విష రసాయనాలు, వ్యర్థాలు

### ఆర్ ఎఫ్ సి ఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కు వినతి పత్రం





గోదావరిఖని టౌన్: (శుభోదయం న్యూస్) : జనావాసాల మీదుగా ప్రవహిస్తున్న మురుగు నీటి కాలువలోకి ఆర్ ఎఫ్ సి ఎల్ ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న విష రసాయన వ్యర్థాలు వదలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శరవణన్ కలిసి రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ , కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ముస్తఫా తదితర నాయకులు కోరారు. బుధవారం ఆర్ ఎఫ్ సి ఎల్ ఫ్యాక్టరీ సందర్శనకు విచ్చేసిన ఆయనను రామగుండం ఎం ఎల్ ఎ ఆదేశాల మేరకు కలిసి వినతి పత్రం సమర్పించారు. . ఆర్ ఎఫ్ సి ఎల్ కారణంగా వాయు , జల , శబ్ద కాలుష్యంతో బాధపడుతున్న వీర్లపల్లి కి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని కోరారు. స్థానికులకే ఫ్యాక్టరీ లో ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. సామాజిక భాద్యతగా ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

# నగర పాలక సంస్థ కార్యాలయంలో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర సామాగ్రి పంపిణీ చేసిన అదనపు కలెక్టర్, అరుణశ్రీ

### పాల్గొన్న నగర మేయర్ బంగి అనిల్ కుమార్



గోదావరిఖని టౌన్: (శుభోదయం న్యూస్) : రామగుండం నగర పాలక సంస్థ లో పని చేస్తున్న ఔట్ సోర్స్ పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం పాద రక్షలు , కొబ్బరి నూనె , సబ్బులు , బెల్లం మేయర్ బంగి అనిల్ కుమార్ , పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణశ్రీ



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ . ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులారా చందాలు ఎవరికి ఇవ్వకండి

### తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ విజ్ఞప్తి



రామగుండం: (శుభోదయం న్యూస్) : సింగరేణి లో ఓబీలలో సివిక్ మెంటెనెన్స్ పార్కు నర్సరీ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులం మనం మన కష్టాన్ని చూసి కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా మన జిల్లా మంత్రి వర్యులు గౌరవ శ్రీ శ్రీధర్ బాబు గారు సింగరేణి ఎండి బలరాం సార్ తో అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో మనకు కూడా లాభాల నుంచి ఎంతో కొంత రావాలని గట్టిగా పట్టుపట్టి 5000 సాధించారు.ఈ ఐదు వేలు మేమే సాధించాం అంటూ కొంతమంది వారి పూట గడుపుకోవడానికి చందాల రూపంలో సభ్యత్వాల రూపంలో చందాల సంఘాలు మన దగ్గరికి బుక్కులు పట్టుకొని వస్తున్నారు జాగ్రత్త ఉందాం.కాంట్రాక్ట్ కార్మికులకు 5000 ఘనత మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీదేకాబట్టి ఏ యూనియన్ కు ఏ పార్టీలకు చందాలు సభ్యత్వం కట్టేది లేదు అని మనం ప్రతిజ్ఞ చేయాలి ముఖ్యంగా ఓపెన్ కాస్టు ప్రాజెక్టులో ఓబి కాంట్రాక్టు కార్మికుల దగ్గర కొంతమంది దళారీలు ఓబీలలో బతికే వారి పూట గడుపుకోవడానికి చందాల బుక్కులు పట్టుకొనివస్తున్నారు.తన్ని తరిమేయండి.కాంగ్రెస్ పార్టీ సాధించింది 5000 మంత్రి శ్రీధర్ బాబు గారు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ ఆది నాయకత్వం, ఐఎన్టీయూసీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ గారి ఘనత ఇది ఎవరికి సంబంధం లేదు కాబట్టి సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు ఇది గమనించి చందాలు సభ్యతలు ఎవరికీ ఇవ్వకండి కట్టకండి. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో కలిసికట్టుగా అందరూ ఉద్యమించాలి అని తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ అన్నారు.

## సిజిమ్ వినతిపత్రం అందజేసిన వెన్నెల అప్పారావు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన.ఎన్టీపీసీ స్టాక్ హెూల్డర్స్ మీటింగ్ లో సిజిమ్ వినతిపత్రం అందజేసిన వెన్నెలపాలెం గ్రామ సర్పంచ్ వెన్నెల అప్పారావు ఉపాధి, ఉగ్యోగాలు గ్రామఅభివృద్ధికి సహకరించలని అని మాట్లాడారు ఈ విషయంపై సిజిమ్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు ఇతర గ్రామ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు

## గాజువాక ఎమ్మెల్యే అండతో
## అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తున్న పల్లా శ్రీనివాస్........

పట్టించుకోలేని ప్రభుత్వం అధికారులు నిద్రపోతున్న సచివాలయం సిబ్బంది మాకు సంబంధం లేనట్టు ప్లానింగ్ సెక్రటరీ .



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్):గాజువాక జూన్ అగనంపూడి ఫార్మాసిటీ కోలనీ లో 85వార్డ్ కొండపోరంబోకు ప్రభుత్వ స్థలం సర్వే నెంబరు 230/1 లో స్థానిక కార్పొరేటర్ ఎల్ల ప్రసాద్



ప్రోద్బలంతో జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు పై తగిన చర్యలు తీసుకోలేని గాజువాక తాసిల్దారు తోట శ్రీవల్లి దీని వెనకాల గాజువాక ఎంఎల్ఏ పల్లా శ్రీనివాస్ ఈ అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తున్నారు ఆయన ఏమైన ముడుపులకు అంకితంగ ఉన్నారేమో అని ప్రజా సంఘాలు వ్యక్తం చేస్తున్నారు ఒక ఎమ్మెల్యే ప్రభుత్వ భూమిపై ఇంత దౌర్జన్యం చేస్తే మరి ఎందుకు కూటమి ప్రభుత్వాన్ని గగ్గోలు పెడుతూ స్థానికులు ఎమ్మెల్యే చెప్పిన మాట వినాలని ఎమ్మార్వో కనీసం కంప్లైంట్ ఇచ్చిన సరే పట్టించుకోలేదు ఒక గవర్నమెంట్ అధికారి ఎమ్మెల్యే పక్షం ఎందుకు వహిస్తున్నారు .వీరిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలి అని సంఘ వ్యక్తులు నిలదీస్తున్నారు .

## నేడు సమ్మంగిపాలెం లో
## దుర్గాదేవి నవరాత్రులు భారి అన్నసమారాధన కార్యక్రమం



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కేంద్రమైన ముత్యాలమ్మపాలెం పంచాయతి ,సమ్మంగిపాలెం గ్రామంలో,దుర్గాదేవి నవరాత్రులు మహెూత్సవాలులో భాగంగా స్మంపీ యూత్ మరియు భవానీ లు పీఠంలో ఆధ్వర్యంలో గురువారం స్టేజి వద్ద భారీ అన్నసమారాధన, కార్యక్రమం, ప్రజలు ,దాతలు సహాయ సహకారాలతో నిర్వహించనున్నారు,ప్రజలు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని నిర్వాహకులు కోరారు

## గ్రామ సమస్యల పరిష్కారమే అతని ఏకైక లక్ష్యం....?

అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి

మారినేని రామకృష్ణ ను అభినందిస్తున్న మండల ప్రజలు





ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం తూర్పు రొంపి దొడ్ల గ్రామ సమస్యలను (మౌలిక వసతులు ) గ్రామ సర్పంచి సహకారంతో పరిష్కారం చేస్తున్న టిడిపి యువ నాయకులు మారినేని రామకృష్ణ ను మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామంలో చేతి పంపు చెడిపోయిందని స్థానిక గ్రామ ప్రజలు తన దృష్టికి తేవడంతో వెంటనే సమస్యను స్థానిక సర్పంచ్ కూండ్ల నాగేశ్వరి లక్ష్మి నర్సయ్య దృష్టికి తీసుకు వెళ్లడం వెంటనే వారు కూడా స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లే మరమ్మతులు చేయుటకు చర్యలు తీసుకున్నారు. గత ప్రతిపక్షంలో కూడా మంచినీటి శు ద్ధి కేంద్రం మరమ్మతులు గురై దాదాపుగా ప్రతిపక్షంలో అధికారులు దృష్టికి తీసుకొని దాదాపుగా ఆరు నెలలు అలుపెరగని పోరాటం చేసి స్థానిక సర్పంచ్ కూండ్ల నాగేశ్వరి లక్ష్మీ నరసయ్య సహకారంతో పంచాయితీ నిధులతో మరమ్మతులు చేపట్టి ప్రజలకు దాహార్తిని తీర్చారు. అలాగే సచివాలయంలో వాష్ రూమ్ లో నీటి సౌకర్యం లేక అధికారులు ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఆ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పైపులైన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా సమస్య ఏదైనా తన దృష్టికి వస్తే వెంటనే స్పందిస్తూ సమస్య పరిష్కారాన్ని చూపుతున్నారని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

## గర్భిణీ సమయంలో
## స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి : ఎంపీడీవో జయమణి




సింగరాయకొండ, (శుభోదయం న్యూస్): సింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఈరోజు అమెరికా నుండి సహృదయ ఫౌండేషన్ బిందు తాడివాక వారి ఆర్థిక సహకారంతో స్థానిక ఫ్రెండ్స్ స్వచ్ఛంద




సేవా సంస్థ అధ్యక్షులు పంతగాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నలభై మంది గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారిని శ్రీమతి జయమణి ఈ సందర్భంగా మాట్లాడుచు స్త్రీలకు గర్భం ధరించుట అదృష్టమని, అదే సమయంలో తమతోపాటు బిడ్డ ఎదుగుదలకు సమతుల్య పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు.సహృదయ ఫౌండేషన్ గిరిజన కాలనీలకు చెందిన గర్భవతులకు పౌష్టికాహారం అందించుట పట్ల అభినందన తెలియజేశారు.సిడిపిఓ శ్రీమతి మల్లేశ్వరి గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యంపట్ల తగు సూచనలు సలహాలు ఇవ్వగా, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ధీరేంద్ర కుమార్, డాక్టర్ చైతన్య కృష్ణ మరియు డాక్టర్ వంశీధర్ గర్భిణీ స్త్రీలలో రక్తహీనత సమస్యలు,కడుపులో తిరుగుతున్న బేబీ ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.అనంతరం గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.సభకు అంగన్వాడి సూపర్వైజర్ రిజ్వనా అధ్యక్షత వహించగా మండల పరిధిలో ఉన్న గర్భవతులు,అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగన్మాత అలంకార వైభోగం.. దర్శించిన కనులదే భాగ్యం

- త్రిశక్తి స్వరూపిణీ.. జ్ఞాన ప్రదాయిని



రెంటచింతల(శుభోదయంన్యూస్): శరన్నవరాత్రుల్లో భాగంగా మండలంలోని పలు ఆలయాలు, మండపాలలో కొలువైన అమ్మవారు బుధవారం సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అజ్ఞానమనే చీకటిని దూరం చేస్తూ విజ్ఞాన కాంతి కిరణాలను నిరంతరం వెదజల్లే జ్ఞాన ప్రదాయిని సరస్వతీ దేవి. సర్వవిద్యలకు, సకల శాస్త్రాలకు అధిదేవత ఆమె. బ్రహ్మాండ పురాణం ప్రకారం మాఘశుద్ధ పంచమి నాడు ఆవిర్భవించిన సరస్వతీ దేవిని శరన్నవరాత్రి పూజల్లో మూలా నక్షత్రం రోజున ప్రత్యేకంగా ఆరాధించటం ఆనవాయితీ. ఆదిశక్తిని మహాసరస్వతి రూపంలో భక్తులు కొలిచి పూజిస్తే వారికి విద్యా సంపద, ధన ధాన్యాలను ప్రసాదిస్తుందని విశ్వాసం. జ్ఞాన జ్యోతిని వెలిగించే



అక్షరాన్ని ఆరాధించడమే సరస్వతీ పూజ. స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, రామాలయం, చౌడేశ్వరి ఆలయం, ఉట్ల స్తంభాలు మండపం, పాల్వాయి జంక్షన్ లోని దుర్గగుడి, సత్రశాల లోని మల్లికార్జున ఆలయాల్లో అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తాదులకు దర్శనం ఇచ్చారు. మూలా నక్షత్రం రోజున అమ్మవారు శ్వేత పద్మాన్ని అధిష్టించి వీణ,కమండలం, అక్షరమాలను ధరించి అభయ ముద్రతో విరాజిల్లే సరస్వతి దేవి అలంకరణను దర్శించిన భక్తజనం పరవశులయ్యారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ గుడిలో భక్తులు తమ పిల్లలకు అక్షరాభ్యాస పూజలు నిర్వహించారు. అమ్మవారికి రెండు కేజీల వెండి తొడుగును ఓ భక్తుడు ఆలయానికి వితరణ చేశారు. ఆయా ఆలయాల్లో సరస్వతీ దేవికి షోడశోపచారలతో, అష్టోత్తర నామాలతో కుంకుమ పూజలు చేసి వడపప్పు, పానకం, అటుకులు, పరమాన్నం నైవేద్యంగా సమర్పించి చదువుల తల్లి కటాక్షంతో తమ చిన్నారులకు బుద్ధి వికాసం అనుగ్రహించాలని వాగ్దేవిని ఆరాధించారు.

## మూడేళ్లుగా అవకతవకలు
## జరుగుతున్నా ఎందుకు పసిగట్టలేదు?: ప్రత్తిపాటి

చిలకలూరిపేట ఐసీఐసీఐ బ్యాంకును సందర్శించిన ప్రత్తిపాటి




చిలకలూరిపేట, (శుభోదయం న్యూస్ ) అక్టోబర్ 09: చిలకలూరిపేట ఐసీఐసీఐ బ్యాంకుల్లో మూడేళ్లుగా భారీ ఎత్తున గోల్‌మాల్ జరుగుతున్న యాజమాన్యం, ఉన్న తాధికారులు ఎందుకు పసిగట్టలేక పోయారని సూటిగా ప్రశ్నించారు ప్రత్తిపాటి పుల్లారావు. జరిగిన అక్రమల్లో స్థానిక బ్రాంచి సిబ్బంది ప్రమేయం కూడా ఉన్నట్లు కనిపిస్తోందని, సెప్టెంబరులో కూడా డిపాజిట్లు గల్లంతు ఘటనే అందుకు నిదర్శనం అన్నారు. ఇది పూర్తిగా బ్యాంకు వైఫల్యంగానే కనిపిస్తున్న నేపథ్యంలో ఎట్టిపరిస్థితుల్లో బాధితులు ఎవరికి అన్యాయం జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. కొన్నిరోజులుగా తీవ్ర వివాదంలో ఉన్న చిలకలూరిపేట ఐసీఐసీఐ బ్యాంకును బుధవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించారు. బ్యాంకు మేనేజర్ మోసానికి రోడ్డునపడ్డ బాధితులు, బ్యాంకు సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడిన ఆయన మేనేజర్, గోల్డ్ అప్రైజర్ మోసానికి ఖాతాదారులు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. చిలకలూరిపేట, నరసరావుపేట, విజయవాడ బ్రాంచ్‌ల్లో అవకతవకలు జరిగాయన్నారు. 3ఏళ్ల క్రితం చిలకలూరిపేట నుంచి బదిలీ అయినా ఈ సెప్టెంబర్ 23న ఒక ఎన్నారైకి సంబంధించిన రూ.10 లక్షలు డిపాజిట్‌ను మాజీ మేనేజర్ తీసుకుని వెళ్లడం విస్మయం కలిగిస్తోందన్నారు. ఎన్ఆర్ఐలతో పాటు పెళ్లిళ్లు, ఇళ్లు, ఇతర అవసరాలకు దాచిపెట్టుకున్న వాళ్లను నమ్మకాన్ని ఇంతగా దెబ్బతీయడం బాధ కలిగిస్తోం దన్నారు. ఇప్పటివరకు 100 మంది బాధితులు వచ్చారని, 76 మంది ఫిర్యాదు చేశారని ఆర్ఎం చెప్పారన్నారు. ఇంకా కొందరికి తెలిసుండదని, మీడియాలో చూడనటువంటి వాళ్లు, ఇంకా తమ డబ్బు, బంగారం భద్రంగా ఉందని అనుకుని ఉంటారని, తెలిసేకొలది రోజురోజుకు బాధితులు బయటకు వస్తున్నారని తెలిపారు. మొత్తం వ్యవహారాన్ని అనుమానం రాకుండా మూడేళ్లు మేనేజ్ చేశారంటే ఈ బ్రాంచ్‌లో కూడా వారికి సహకరించబట్టే సాధ్యమై ఉండొచ్చన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. ఏది ఏమైనా ఆధారాలున్న ప్రతిఒక్కరికీ నగదు చెల్లించమని ఐసీఐసీఐ ఉన్నతాధికారులు చెప్పారని ఆర్ఎం తెలిపారన్నారు. ఆధారాలు లేకుండా ఎవరైతే నగదు ఇచ్చారో వాటిపై కూడా విచారణ జరిపిస్తామని చెప్పారన్నారు. బ్యాంకుపై ఒత్తిడి తెచ్చి వారికి న్యాయం జరిగేలా చేస్తామన్నారు. ఇటువంటి మోసాలు జరిగినప్పుడు చిన్న, సన్న, మధ్య తరగతి ప్రజలు నష్టపోతారని, ఈ డబ్బులు రాకపోతే బండి ముందుకు కదల్లేదు కాబట్టి బ్యాంకు భరించాల్సిన అవసరం ఉందన్నారు. కేసును సీఐడీకి అప్పగించామని బ్యాంకు అధికారులు చెబుతున్నారని, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌తో తాను కూడా మాట్లాడతానని చెప్పారు. ఇది తప్పకుండా సీబీఐకి కూడా వెళ్లాల్సిన అవసరం ఉందని, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ఐసీఐసీఐలో జరిగిని మోసాలు, గోల్‌మాల్‌పై విచారణ జరపాలని కోరుతామన్నారు. ఎన్ని కోట్లు మోసం చేశారనేది కొద్దిరోజులుపోతే గాని తెలిసే అవకాశం లేదన్నారు. రూ.వందల కోట్లలో మోసానికి పాల్పడినట్లు తనకున్న సమాచారాన్ని బట్టి చెబుతున్నానన్నారు. ఏదీ ఏమైనా బాధితులందరికీ ఐసీఐసీఐ బ్యాంకు ద్వారా చెల్లింపులు జరిగే వరకు వారి పక్షాన తెదేపా ప్రభుత్వం అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని సూచించారు.

## అక్టోబరు 15 లోగా సహకార సంఘాల
## కంప్యూటరీకరణ పూర్తి చేయాలి.జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



నరసరావుపేట, (శుభోదయం న్యూస్) : పల్నాడు జిల్లాలోని సహకార సంఘాల కంప్యూటరీకరణ అక్టోబరు 15 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మూడవ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కారుమంచి, బొల్లాపల్లి సహకార సంఘాలకు మంజూరైన పెట్రోలు బంకులు వెంటనే ప్రారంభించేలా చూడాలన్నారు. నాదెండ్ల సహకార సంఘం నిర్వహిస్తున్న ప్రధాన మంత్రి జన ఔషధీ కేంద్రాల్లో తక్కువ ధరకు ఔషధాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించి అమ్మకాలు పెంచాలన్నారు. ఈపూరు, నరుకుళ్లపాడు, శావాల్యాపురం, కారుమంచి జన ఔషధీ కేంద్రాలను ప్రారంభించాలన్నారు. రానున్న ఐదేళ్లలో సహకార సంఘాల నేతృత్వంలోని శీతల గిడ్డంగుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికే నిర్వహిస్తున్న బహుళ ప్రయోజన గిడ్డంగులను అద్దెకు ఇచ్చే విషయంలో ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఎం.వెంకట రమణ, జీడీసీసీ బ్యాంకు జీఎం అజయ్ కిషోర్, నాబార్డ్ డీడీఎం శరత్, జిల్లా మత్స్య అధికారి సంజీవ రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కాంతారావు, పంచాయతీ రాజ్ శాఖ ఏవో జయకృష్ణ, సహకార అధికారులు శ్రీనివాసరావు, నాగశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తా
## గ్రామ సచివాలయ సెక్రటరీ రాజేష్



సిద్ధవటం, అక్టోబర్9, (శుభోదయం న్యూస్ ): కొండాపురం మండలం, ఓబన్నపేట గ్రామపంచాయతీ నుండి సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీగా రాజేష్ బుధవారం గ్రామ సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ చిన్నక్క ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని ముఖ్యంగా డ్రైనేజీ పారిశుధ్యం పై ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా పరిష్కారం చేస్తానని ఆయన అన్నారు ప్లాస్టిక్ వంటి పదార్థాలు డ్రైనేజీలో వేయకుండా గ్రీన్ అంబాసిడర్ వాహనంలో ప్రతి ఒక్కరూ వేయాలని భాకరాపేట బస్టాండ్ కూడలిలో ఉన్న చిరు దుకాణ వ్యాపారస్తులు దుకాణాల వద్ద అపరిశుభ్రత లేకుండా చూడాలని మురికి నీరు రోడ్లపైకి ఎవరు వేయకూడదని దానివల్ల గ్రామాల్లో ప్రజలకు ఆటంకంగా ఉంటుందని రాత్రి వేళల్లో గ్రామపంచాయతీలో విద్యుత్ దీపాలు సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకుని వస్తే గ్రామ సర్పంచ్ అధ్యక్షతన సమస్య పరిష్కారం చేస్తా అని ఆయన అన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్
## బెటాలియన్ ఇంచార్జ్ కమాండెడ్ డి నాగేశ్వరప్ప




సిద్ధవటం, (శుభోదయం న్యూస్) : సిద్ధవటం మండలం భాకరాపేట సమీపాన ఉన్న పోలీస్ పటాలయంలో బుధవారం మహిళా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి పోలీస్ పటాలయం ఇంచార్జ్ కమాండెంట్ డి నాగేశ్వరప్ప ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు పటాలయంలో పోలీస్ కుటుంబాల అమరులైన ఫ్యామిలీల యొక్క సమస్యలను పరిష్కారం చేయడానికి వివరాలు అడిగి తెలుసుకున్నారు అమరవీరుల త్యాగాలు మరువలేని విషయమని వారి యొక్క కుటుంబ సమస్యల పరిష్కారమే మహిళా దర్బార్ పరిష్కార వేదికగా అమలు చేశామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఆర్ విల్సన్, ఎస్ డి ప్రసాద్, మహిళ వైద్యాధికారి దివ్య రాణి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాధాన్యతపై రైతులకు అవగాహన




సిద్ధవటం, అక్టోబర్ 9 (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం పొన్నవోలు, జ్యోతి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం పై రైతులకు రైతు లాభసాటిక పంటలపై తెలియజేశారు ఈ సందర్భంగా మండల అగ్రికల్చర్ ఏవో రమేష్ రెడ్డి బుధవారం జ్యోతి గ్రామంలో మాట్లాడుతూ వరిలో ఉత్తమ యాజమాన్యం పద్ధతులు గురించి రైతులకు తెలియజేశామని



వేరుశనగ పంటలో విశిష్ట రకాన్ని రబీలో నవంబర్ మాసం 15 తేదీ నుండి డిసెంబర్15 తేదీలోపు తాగు చేసుకోవాలని జింక్ లోపు నివారణకు చిలేటెడ్ 2 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అలాగే చౌడు భూములు యాజమాన్యం సాగునీటి పరీక్ష ప్రాథమిక వివరించడం జరిగింది అని ఆయన అన్నారు వరి పంటలో ఆకు ముడత పచ్చ దోమ ఆకువల్లి నివారణ చర్యలు గురించి రైతులకు తెలియజేశారు యూరియా వినియోగాన్ని తగ్గించి పొటాష్ ఎరువును రైతులు పంటల్లో పంటలు మెరుగుపరడానికి వాడాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం వ్యవసాయ సహాయకులు శ్రీనాథ్ ఆ ప్రాంత రైతులు పాల్గొన్నారు.

## పెన్నా నదిలో వ్యక్తి గల్లంతు
## విచారిస్తున్న పోలీసులు



సిద్ధవటం, అక్టోబర్9, (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రమైన సిద్ధవటం లో లెవెల్ వంతెన పెన్నా నది వద్ద బుధవారం సాయంత్రం పెన్నా నదిలో ఒక వ్యక్తి గల్లంతయ్యాడు వివరాల్లోకెళితే కడప నగరం బీడీ కాలనీకి చెందిన నలుగురు వ్యక్తులు రాగా దేవరపల్లి జేమ్స్ అనే వ్యక్తి (28) పెన్నా నదిలో గల్లంతయ్యాడు పోలీసులకు అందిన సమాచారం మేరకుఆ ప్రాంతానికి వెళ్లి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు విషయం తెలుసుకున్న మృతిని తల్లి సుబ్బమ్మ రోధిస్తున్నది ఆ ప్రాంతానికి ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్ చేరుకొని జరిగిన సంఘటనపై విచారిస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



## స్వర్గీయ జక్కంపూడి రామ్మోహనావుకు
# డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఘన నివాళి



రాజమహేంద్రవరం, అక్టోబర్ 9 (శుభోదయం న్యూస్ ): రాజమహేంద్రవరం అర్బన్ నందు...స్వర్గీయ జక్కంపూడి రామ్మోహనరావు చిరస్మరణీయులని, ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసినప్పుడే ఆయనకు ఘనమైన నివాళి అని వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్ రావు 13వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక కంబాలచెరువు జంక్షన్ వద్ద జక్కంపూడి రామ్మోహన్ రావువిగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. జక్కంపూడి రామ్మోహన్ రావు తనయులు, యువ నాయకులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, వైఎస్ఆర్సిపి తూర్పుగోదావరి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ, పార్టీ మాజీ అధ్యక్షులు నందెపు శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ జక్కంపూడి రామ్మోహన్రావు నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ...జన నేతగా చిరస్మరణీయులు అన్నారు. నిత్యం ప్రజలతో ఉండే జక్కంపూడి రామ్మోహన్రావు పోరాట యోధుడిగా ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, ఆయన మార్గం అనుసరణీయమని.. పేద ప్రజల అభివృద్ధి కోసం ఆయన చూపిన బాటలో నడవాలని ఘన నివాళులర్పించారు.

# రూ. 95 కోట్లతో మురుగు నీటి శుద్ధి కేంద్రం
## నేను చేసిన దీక్షకు ఇది ప్రతిఫలం : డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి



రాజమండ్రి, అక్టోబర్ 9, (శుభోదయం న్యూస్):ఆవ రోడ్ లో 95.కోట్ల50 లక్షల రూపాయలతో మురికి నీటి శుద్ధి కర్మాగారం ( స్లీవేజ్ వేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్- ఎస్.టి.పి ) నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందని రాజమహేంద్రి గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 54 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 34 కోట్లు, మున్సిపల్ కార్పొరేషన్ మ్యాచింగ్ గ్రాంట్ రూ 7 కోట్లు వెచ్చించి ఎస్టీపీ నిర్మాణం చేయడం వలన రాజమహేంద్రవరం నగరం కాలువల నుండి వచ్చే మురుగునీరు శుద్ధి అవుతుందన్నారు. మున్సిపల్ కార్యాలయం అధికారుల వారి ఆహ్వానం మేరకు కొత్తగా నిర్మిస్తున్న 50.6 ఎం ఎల్ డి ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణాన్ని బుధవారం ఆయన సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. వాటి గురించి అధికారులను అడిగి తెల్సుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎస్.ఇ పాండురంగారావు అన్ని విషయాలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ గోదావరి పరిరక్షణ కోసం గతంలో....తాను 46 రోజులపాటు చేసిన దీక్ష ఫలిస్తోందన్నారు. అలాగే మరో 5 ఎం ఎల్ డి ప్లాంట్ నిర్మాణానికి పనులు జరుగుతున్నాయని, చాలావరకు ఆ పనులు పూర్తికావస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ పూర్తయితే 70 శాతం మేరకు ప్యూర్ వాటర్ లభిస్తుందని అన్నారు. 70 ఎం ఎల్ డి వాటర్ పంప్ చేసి మంచినీరుగా అందిస్తున్నారని అయితే ఇళ్లలో, ఆసుపత్రులనుంచి దాదాపు 50 ఎం ఎల్ డి వ్యర్థమైన నేరుగా వెనక్కి వచ్చేస్తోందని, దీన్ని ఇక్కడ శుద్ధి చేసి, ఆ నీటిని పరిశ్రమలకు, నర్సరీలకు వాడుకోడానికి వీలుగ ఉంటుందని అధికారులు చెబుతున్నారని డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి పేర్కొంటూ, ఆ విధంగా ఉపయోగించుకోడానికి ముందుకు రావాలని కోరారు. పేపర్ మిల్లు వ్యర్థపదార్థాలు కూడా నేరుగా గోదావరిలో కలపకుండా ఈ విధంగా శుద్ధి చేసేలా ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటుచేయాలని ఆయన కోరారు. అలాగే కాతేరు ఇసుక ర్యాంపుల దగ్గర టాయ్ లెట్స్ వాటర్ కలిపేయడాన్ని కూడా అరికట్టాలని విశ్వేశ్వర రెడ్డి మునిసిపల్ అధికారులను కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎస్.ఈ.పాండురంగారావు మాట్లాడుతూ 50.6 ఎం ఎల్ డి సామర్థ్యంగల నూతన ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణం 15 నెలల వ్యవధిలో పూర్తికావాల్సి ఉందని, అయితే గడిచిన రెండు నెలల్లో వర్షాల వలన ఇబ్బందులు పడ్డామని తెలిపారు. శుద్ధిచేసిన నీటిని పరిశ్రమలకు, పార్కుల్లో మొక్కలకు, కడియం లోని నర్సరీలు వినియోగించే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ ఎస్.ఈ. పాండురంగారావుతో తో పాటు ఈ.ఈ మదర్స అలీ, ఏ.ఈ. శ్రీధర్, గోదావరి పరిరక్షణ సమితి సభ్యులు దళిత నాయకులు దారా శేషుకుమార్, సీనియర్ దళిత నాయకులు దాసరి జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి చెట్లను తొలగించరా
# ప్రజలు ప్రాణాలు అంటే అంత చులకనా



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణం లోని ఓ విరోడ్ లో ఉన్న ఆర్ అండ్ బి కార్యాలయము ఆవరణమంతా పిచ్చిచెట్లు, కంప చెట్లుతో ఏపుగా పెరిగింది. డీ ఈ కార్యాలయము ప్రహరీ గోడ వెనకవైపున నివాసాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇళ్లల్లోకి విషసర్పాలు వస్తూ ఉండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఉంది. ఇక్కడకు ప్రతి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగే సమావేశాలకు కలెక్టర్, మంత్రులు హాజరవుతుంటారు. ప్రతి శనివారం మాలకొండకు శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి హైకోర్టు జడ్జీలు, ప్రధాన న్యాయమూర్తులు దర్శనం నిమిత్తం వస్తుంటారు. సమస్యనుపలుమార్లు అధికారులకు తెలిపినప్పటికీ ఫలితం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉ న్నతాధికారులు స్పందించి పిచ్చి చెట్లను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



లింగసముద్రం, (శుభోదయం న్యూస్): బుధవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో లింగసముద్రం పోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ మహబూబ్ సుభాని గారి రాబడి సమాచారం మేరకు అన్ని బోయినపల్లి మన్నేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లు ఎస్సై గారు తన సిబ్బంది సహాయంతో అన్యబోయినపల్లి గ్రామ శివారులో అదుపులోకి తీసుకొని సదరు మూడు ట్రాక్టర్లను లింగసముద్రం పోలీస్ కు తరలించారు.ముగ్గురు ట్రాక్టర్ డ్రైవర్ల పై కేసు నమోదు చేయడం జరిగినది. ఎస్సై మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# పిడుగు పడడంతో ఎద్దు మృతి



తుగ్గలి, అక్టోబర్ 9 (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో బుధవారం సాయంత్రం పిడుగు పడడంతో ఎద్దు మృతి చెందింది. గ్రామానికి చెందిన తలారి తీర్థమయ్య అన్న రైతు తన పొలములో ఎద్దు ను మేత మేసేందుకు పొలంలో వదిలారు .దీంతో మెరుపులతో కూడిన పిడుగు ఎద్దుపై పడడంతో అక్కడికక్కడే ఎద్దు మృతి చెందింది. ఎద్దు విలువ దాదాపు రూ 60 వేలు పైగా ఉండవచ్చని రైతు తలారి తీర్థమయ్య తెలిపారు. పిడుగు పడి ఎద్దు మృతి చెందడంతో రైతు తలారి తీర్థమయ్యకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి, ఆ రైతును ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## వాహనదారులకు కేంద్రం
# గుడ్‌న్యూస్.. 'హమ్‌సఫర్ పాలసీ' ప్రారంభం




స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్) : జాతీయ రహదారుల వెంబడి వాహనదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టిసారించిన కేంద్రప్రభుత్వం కీలక విధానాన్ని అందుబాటు లోకి తీసుకొచ్చింది.ఇందులో పరిశుభ్రమైన టాయిలెట్లు, బేబీ కేర్ రూమ్‌లతో పాటు మరిన్ని సౌలభ్యాలు కల్పిస్తూ 'హమ్ సఫర్ పాలసీ'ని ఆవిష్కరించింది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ పాలసీని మంగళవారం ప్రారంభించారు.'హమ్‌సఫర్ పాలసీ' ప్రారంభం సందర్భంగా నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. హమ్‌సఫర్ బ్రాండ్ దేశ హైవే నెట్‌వర్క్‌లో ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందిస్తుందని అన్నారు. ప్రయాణికులు, డ్రైవర్లకు అత్యంత భద్రత కల్పిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జాతీయ రహదారుల వెంబడి సౌకర్యాలకు పర్యాయపదంగా మారుతుందని ఆయన అన్నారు. జాతీయ రహదారుల వెంబడి నాణ్యమైన, ప్రామాణికమైన సేవలను అందించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. హైవే నెట్‌వర్క్ అంతటా అత్యున్నత స్థాయి సౌకర్యాలను అందించేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. అందరికీ వేగవంతమైన, చక్కటి అనుభూతితో నిరంతరాయ ప్రయాణాలను అందించడానికి కేంద్రం సంసిద్ధంగా ఉందన్నారు

### సౌకర్యాలు ఇవే..

'హమ్‌సఫర్ పాలసీ'లో భాగంగా జాతీయ రహదారుల వెంబడి క్లీన్ టాయిలెట్‌లు, బేబీ కేర్ రూమ్‌లు, దివ్యాంగులకు వీల్‌చైర్లు, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, పార్కింగ్ స్థలాలు, ఇంధన ఫిల్లింగ్ కేంద్రాల్లో డార్మిటరీ సేవలు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఈ విధానం హైవే వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటుందని కేంద్రం పేర్కొంది. వాహనదారులకు సురక్షితమైన, ఆనందదాయకమైన అనుభూతిని అందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తోంది. మరోవైపు ఈ విధానం వ్యవస్థాపకులకు సాధికారత అందిస్తుందని, ఉద్యోగాల సృష్టి, జీవనోపాధిని మెరుగుపరచడంలో తోడ్పాటునిస్తుందని కేంద్రం భావిస్తోంది.

# మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీ దేవికి
# బోండా ఉమామహేశ్వర రావు పట్టు వస్త్రాలు సమర్పణ



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : సత్యనారాయణ పురం కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం నందు కన్యకామేశ్వరి ఆలయం నందు దసరా నవరాత్రులలో భాగంగా "మూలా నక్షత్రం"సందర్భంగా శ్రీ సరస్వతి దేవి" గా దర్శనమిచ్చిన అమ్మవారికి నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని పట్టు వస్త్రాలను అందజేసి ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై సెంట్రల్ నియోకవర్గం పై ఉండాలని కోరుకుంటూ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, ప్రత్యేక పూజలు నిర్వహించి నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏడో రోజు, శ్రీ సరస్వతీ దేవి మూలా నక్షత్రం ఈ రోజు అమ్మవారికి తెల్లని వస్త్రం సమర్పిస్తారు అని అమ్మవారికి నైవేద్యంగా దధ్యోదనం నివేదిస్తారు. సరస్వతి దేవి హిందూ మతంలో జ్ఞానం, సంగీతం, కళలు మరియు సృజనాత్మకతకు అధిదేవత అని వేదాలలో, పురాణాలలో మరియు ఉపనిషత్తులలో సరస్వతి దేవిని విస్తృతంగా ప్రస్తావిస్థారు అమ్మవారికి వాక్‌దేవి,వేదమాత గా పూజలు చేస్తారని.సరస్వతి దేవిని జ్ఞానం మరియు విద్యకు అధిదేవతగా భావిస్తారు విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు విద్యావేత్తలు ఆమెను ఆరాధిస్తారు,సంగీతం మరియు కళలు సరస్వతి దేవిని సంగీతం, కళలు మరియు సృజనాత్మకతకు అధిదేవతగా కూడా భావిస్తారు అని కళాకారులు, సంగీతకారులు అమ్మవారిని ప్రత్యేకంగా ఆరాధిస్తారని. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కూటమి ప్రభుత్వం లో ప్రజలు అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని ఆరాధించడం జరిగినదని బొండా ఉమ, తెలియజేశారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు



విజయవాడ (శుభోదయం న్యూస్) : వెస్ట్ రిపోర్టర్ : యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ఆదేశాల మేరకు 47, వ డివిజన్ ప్రాంత వాసులకు తాగునీటి ఇబ్బందులను తొలగించడానికి చిట్టినగర్ లోని విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపం ప్రాంతంలో నూతన బూస్టర్ రూమ్ నిర్మాణం చేపడుతున్నారు. గత కొద్ది రోజులుగా టీఎంహెచ్ఐ స్కూల్ వద్దనున్న బూస్టర్ పంపు మొరాయించడం వలన తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని స్థానిక కూటమి నేతలు నాగోతి రామారావు, వేంపల్లి గౌరీ శంకర్ లు ఎమ్మెల్యే సుజనా దృష్టికి తీసుకెళ్లగా నూతన పంపు హౌస్ నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ బూస్టర్ పంపు నిర్మాణం పూర్తయితే లంబాడి పేట, ట్రైనర్ పేట, యానాదుల కాలనీ, తదితర ప్రాంత వాసులకు పూర్తిస్థాయిలో త్రాగునీరు అందుతుంది. బూస్టర్ రూమ్ నిర్మాణానికి రూ ఐదు లక్షల నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా పట్ల స్థానిక ప్రజలు హర్షం చేస్తున్నారు.

# దసరా ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సుజనా చౌదరి



విజయవాడ (శుభోదయం న్యూస్ )పశ్చిమ రిపోర్టర్ : తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్దనున్న శ్రీ వీరబాబు స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ఆలయాన్ని సందర్శించి సరస్వతి మాత రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా సుజనా భోజనం వడ్డించారు. కార్యక్రమంలో వీరబాబు స్వామి వారి దేవస్థానము అధ్యక్షులు బసవరాజు, సెక్రెటరీ గొంట్ల మోహన్ రావు, ట్రెజరర్ వీరబాబు, కోశాధికారి బచ్చు వెంకటేశ్వరరావు కూటమి నేతలు పాల్గొన్నారు.

## దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన
# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : కనకదుర్గమ్మ అమ్మవారికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మూలా నక్షత్రం రోజున సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని సీఎం దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కి స్వాగతం పలికిన పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి)దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ కేశినేని శివనాద్, మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ సృజన , ఈ ఓ కే ఎస్ రామారావు, అమ్మవారి దర్శనం అనంతరం వేదపండితుల ఆశీర్వచనం అందుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన సీఎం చంద్రబాబు నాయుడు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి భక్తులకు దసరా శుభాకాంక్షలు తెలిపిన పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి.

# పొలం పిలుస్తోంది రైతులకు అవగాహన కార్యక్రమం




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):వలేటివారిపాలెం మండలం లోని పోకూరు గ్రామ రైతు సేవ కేంద్రం నందు బుధవారం " పొలం పిలుస్తోంది" కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కందుకూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి అనసూయ పాల్గొన్నారు ఈ సందర్భంగా అనసూయ మాట్లాడుతూ పొలం వ్యవసాయాన్ని లాభసాటిక మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం ప్రతి మంగళ బుధవారాలు వ్యవసాయ , అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజా ప్రతినిధులు, పొలం బాట, పంట సాగుపై చర్చ, రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచారాన్ని అందించుట, వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలు పై అవగాహన కల్పించడం. క్షేత్ర సమస్యలకు తక్షణ పరిష్కారం సూచించటం తక్కువ పెట్టుబడి.అధిక ఉత్పత్తి. ఎక్కువ నికరాదాయం దశగా ప్రోత్సహించటం. అలాగే గ్రామంలో సాగుచేసిన ప్రతి పంటను గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు ఈ పంట నమోదు వల్ల ఉపయోగాలు రైతులకు వివరించడం జరిగింది. ప్రయోగాత్మకంగా సాగు చేసుకోవటానికి %ఎదీచీ%-8 మినుము విత్తనాలు మినికిట్స్ రైతులకు పంపిణీ చేయడం జరిగింది.వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ వారి సలహాలు సూచనలు తీసుకోవాలని సూచించారు అలాగే సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు . రైతులందరూ కూడా రసాయనక ఎరువులు క్రమేపి తగ్గించి సేంద్రియ ఎరువుల వాడుకోవాలని సూచించారు నానో యూరియా మరియు నానో డిఏపి వాటి వాడకం గురించి వివరించడం జరిగింది.పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి వంశీ పశుసంవర్ధక అధికారి మాట్లాడుతు పశు బీమా పథకం గురించి వివరించారు ఒక గేదెకు/ఆవుకు , నాటు పశువులకు 15000/- , జాతి పశువులకు 30,000/- భీమా లభిస్తుంది రైతు కట్టవలసినది 400 రూపాయలు.అనంతరం పోకూరు గ్రామం లొ సాగుచేసిన మినుము పంటను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది కలుపు నివారణకు పెండిమెథలిన్ 30% ద్రవకం ఎకరాకు 1.0-1.5 లీటర్లు లేదా అలాక్లోర్ 50% ఎకరాకు లీటర్ చొప్పున విత్తిన వెంటనే గాని మరసటి రోజు గాని పిచికారి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు వి.ఖాదర్ భాష, వై .సుష్మ మరియు రైతులు పాల్గొన్నారు.

# కందుకూరు డివిజినల్
# అధికారిని కలిసిన బుర్రా మధుసూదన్ యాదవ్




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు

# ఎంపీ బి కే పార్థసారథిని
# మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పీ సీఈవో వెంకటసుబ్బయ్య



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథిని అనంతపురం పట్టణంలోని ఆయన నివాసంలో ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సీఈవో వెంకటసుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. జిల్లా పరిషత్ నిధుల తో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి చర్చించారు.

## శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు..



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి తల్లీ ఆలయంలో మూడవ తేదీ గురువారం నుంచి దసరా నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రులు ప్రారంభం ఏడవ రోజు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి తల్లి దర్శనమిచ్చారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఉభయ దాతలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాల స్వీకరించారు.ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు రాయప్రోలు



తులసినాథ్,సుమంత్ లు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ చైర్మన్ ఏల్చూరి బాల కొండలరావు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో దర్శి మస్తాన్ రావు, మెంటా మనోజ్ దంపతులు,మెంట నరసింహారావు, జి రామారావు, మంచి కంటి సుబ్బారావు, కారం శెట్టి నారాయణ,సరాబు చంద్ర, ఉభయ దాతలు, ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలసముద్రం క్రాస్ రోడ్డు మరమ్మతులు చేపట్టిన టిడిపి నాయకులు



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): గోరంట్ల మండలం పరిధిలోని పాలసముద్రం పంచాయితీ లో హిందూపురం పాలసముద్రం క్రాస్ ప్రధాన రోడ్డును టిడిపి నాయకులు మంగళవారం మరమ్మతులు చేపట్టారు. స్థానిక శాసన సభ్యులు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం ఎంపీ బి.కె.పార్థసారథి ఆదేశాల మేరకు పాలసముద్రం రోడ్డుకు తెలుగుదేశం పార్టీ నాయకులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బెల్లాల చెరువు చంద్ర రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారత సమితి సభ్యులు బెలాల చెరువు చంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ బి.ఏ. మనోహర్ ,మండల ఉపాధ్యక్షుడు మూర్తి,గంగాధర్ , అంజినప్ప,ఉదయ్,మల్లికార్జున,జయచంద్ర రెడ్డి , ఇర్షాద్ , ఆదినారాయణ,తదితరులు పాల్గొన్నారు.ఈ రోడ్డు ఆర్ అండ్ బి పరిధిలో లేనందున తాత్కాలిక మరమ్మతులు చేయించడం జరిగిందని టిడిపి నాయకులు తెలిపారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో కలిసిన కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):బుధవారం విజయవాడలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పార్టీలో చేరుతున్న సందర్భంగా జిల్లా మంత్రి పొంగూరు నారాయణ ఇతర శాసనసభ్యులు, నేతలతో కలిసి నాగేశ్వరావు పాల్గొన్నారు..ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినటువంటి భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ రిఫైనరీని వెనుకబడ్డ కందుకూరు ప్రాంతంలోని రామాయపట్నం పోర్టు వద్ద ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. రిఫైనరీ ఏర్పాటుకు రామయ్య పట్నం ప్రాంతం అన్ని విధాల అనుకూలంగా ఉంటుందని అందుకు సంబంధించిన భూములు కూడా అందుబాటులో ఉన్నాయని నాగేశ్వరావు తెలిపారు. రిఫైనరీ ఏర్పాటు అయితే ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని కాబట్టి రిఫైనరీ విషయంలో సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

## మహేశ్వరదేవిని సరస్వతి దేవిగా అలంకరణ-



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : పెనుగొండ మండల పరిధిలోని చంద్రగిరి గ్రామంలో వెలసిన శ్రీగిరిమహేశ్వరి శక్తిపీఠం నందు నవరాత్రుల సందర్భంగా బుధవారం మహేశ్వరి దేవిని సరస్వతి దేవిగా అలంకరణ చేసి గణపతి పూజ మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగాలు నిర్వహించామని యజ్ఞ యాగాదులు పురోహితులతో నిర్వహించామని శ్రీ గిరి మహేశ్వరి శక్తి పీఠం వ్యవస్థాపకులు దేవేంద్ర స్వామి తెలిపారు.

## చిన్న పది పైసల నానాలతో పెద్ద బతుకమ్మను

### రూపొందించి తన అక్కకు అంకితం ఇచ్చిన రామకోటి రామరాజు

### 1988 నాటి అరుదైన చిన్న పది పైసలు వాడడం విశేషం



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): బతుకమ్మ పండుగలో చివరి 9వ రోజు సద్దుల బతుకమ్మ. ఈ సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా అరుదైన ఆనాటి చిన్న పది పైసల నాణాలు (1988 సంవత్సరం నాటివి) 2000 వేలకు పైగా నాణాలు ఉపయోగించి పెద్ద బతుకమ్మను అత్య అద్భుతంగా తయారుచేసి బుధవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ 1988 సంవత్సరం లో ఉపయోగించిన అరుదైన నానాలతో ఈ సద్దుల బతుకమ్మను వినూతన ఆలోచనతో తయారు చేశానన్నాడు. ఈ బతుకమ్మను తన ఆడపడుచు అయినటువంటి తన అక్క గారైన సంధ్యరానికి అంకితం ఇస్తునని తెలిపారు.

## తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ప్రతి ఒక్కరి జీవన విధానంలో మానసిక ఒత్తిడి ఒక రూపంలో అంతర్భాగమైందని, ఈ ఒత్తిడి కారణంగానే అనేక మానసిక శారీరక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని, వాటిని సానుకూల దృక్పథంతో విశ్లేషించుకోవాలి, మనసులో ఉత్పన్నమయ్యే ఆలోచనలను ఓర్పుతో వినే నేర్పును అలవర్చుకోవాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినం సందర్భంగా అక్టోబరు పది నుండి వారం రోజుల పాటు తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ మరియు సండోజి హెల్త్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల వారిని మానసికంగా చైతన్య పరిచేందుకు తలపెట్టిన మానసిక ఆరోగ్య అవగాహన సదస్సు లకు సంబంధించిన పూర్తి వివరాలను ఆయన డాక్టర్ ఏ.రాకేష్ కుమార్ మరియు డాక్టర్ కృష్ణగోపాల్ బండారిల సంయుక్త రూపకల్పనలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆవిష్కరించిన బ్రోచర్ ను విడుదల చేశారు. ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య సూచనల మేరకు ప్రతి సంవత్సరం అక్టోబర్ పదిన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని గ్లోబల్ క్యాంపెయిన్ లో భాగంగా నిర్వహిస్తారు. ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య సూచించిన అధికారిక థీమ్ ప్రకారము 'పని ప్రదేశంలో మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి ఇది సమయం' అనే అంశంపై మానసిక రుగ్మతలను నివారించేందుకు తక్షణ అవసరాన్ని హైలైట్ చేస్తు పని-సంబంధిత ఒత్తిళ్ల కారణంగా ఎక్కువ మంది వ్యక్తులు ఒత్తిడి, ఆందోళన మరియు నిరాశను అనుభవిస్తున్నందున వారిలో మానసిక ప్రశాంతత క్షీణిస్తున్నది. మానసిక ఆరోగ్యం పట్ల అందరికీ అవగాహన తప్పనిసరని, ప్రశాంతమైన జీవన విధానాన్ని వయసుతో సంబంధం లేకుండా అందరూ అమలు చేయాలని డాక్టర్ కరీం కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమయ సూచిక తోపాటు వారోత్సవాల సందర్భంగా నిర్వహించే వివరాలు తెలిపారు. ఈ నెల 10వ తేదిన పిల్లలకు, 11న టీనేజ్ వారికి, 12న యువతీ యువకులకు, 13న బాలికలు మరియు స్త్రీలకు, 14న విద్యార్థులు మరియు నిరుద్యోగులకు, 15న తల్లిదండ్రులకు వారోత్సవాల ముగింపు రోజు 16 వ తేదిన వాయోవృద్ధుల కొరకు విడివిడిగా మానసిక ఆరోగ్య ఉపయోగాలు మరియు మానసిక ఆరోగ్య అవగాహన సదస్సు లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానసిక ఆరోగ్య సమస్యల పరిష్కారం కొరకు ఉచిత కన్సల్టేషన్ మరియు కౌన్సెలింగ్ సేవల కొరకు హెల్ప్ లైన్ నెంబర్ 9440488571 లేదా 04035717915 నెంబర్లపై ప్రతి రోజు ఉదయం తొమ్మిది గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన బాల బాలికలు, తల్లిదండ్రులు, మానసిక నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# వారి సపోర్ట్ కూడా బీజేపీకే.. ఇక కాంగ్రెస్‌కు అక్కడ కష్టమే..!



భారతదేశంలో అత్యంత సంపన్న మహిళ, హర్యానాలోని హిసార్ నియోజకవర్గం నుండి స్వతంత్ర ఎమ్మెల్యే అయిన సావిత్రి జిందాల్ బీజేపీకి మద్దతునిచ్చారు. జిందాల్‌తో పాటు హర్యానాలో కొత్తగా ఎన్నికైన ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలు రాజేష్ జూన్, దేవేందర్ కడియాన్ బీజేపీకి మద్దతు ఇచ్చారు.ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, బీజేపీ ఎంపీ బిప్లబ్ కుమార్ దేబ్‌తో సమావేశమైన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. సావిత్రి జిందాల్‌తో సహా హర్యానాకు చెందిన ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు బీజేపీకి మద్దతు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారని హర్యానా బీజేపీ చీఫ్ మోహన్ లాల్ బడోలీ తెలిపారు.బహదూర్‌గఢ్ నుంచి రాజేష్ జూన్ పోటీ చేసి బీజేపీ అభ్యర్థి దినేశ్ కౌశిక్‌పై 41,999 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన బీజేపీ రెబల్ దేవేందర్ కద్యన్ గనౌర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి కులదీప్ శర్మపై 35,209 ఓట్ల తేడాతో విజయం సాధించారు. సావిత్రి జిందాల్ హిసార్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేశారు. ఆమె కాంగ్రెస్ అభ్యర్థి రామ్ నివాస్ రారాపై 18,941 ఓట్ల తేడాతో విజయం సాధించారు.హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో అద్భుతమైన విజయం అందుకుంది. ఏకంగా 48 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ పోరాటం 37 స్థానాలతో ముగిసింది.

## రైతులకు గుడ్ న్యూస్.. పంట నష్టం నిధులు విడుదల..



హైదరాబాద్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 6 మధ్య కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు సంబంధించి పరిహారం నిధులు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ఈ మేరకు 79,574 ఎకరాల పంట నష్టానికి గానూ 79,216మంది రైతుల ఖాతాలకు రూ.79.57 కోట్లు జమ చేసినట్లు మంత్రి వెల్లడించారు. అన్నదాతల అకౌంట్లలోనే నేరుగా నగదు జమ చేసినట్లు తుమ్మల తెలిపారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 6 వరకూ రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిశాయి. దీంతో 79,574 ఎకరాలలో పంటనష్టం జరిగినట్లు అధికారులు నిర్ధరించారు.ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో కేవలం నెల రోజుల వ్యవధిలోనే నష్టపోయిన రైతన్నలకు పరిహారం అందించినట్లు మంత్రి చెప్పారు. ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 28,407 ఎకరాల్లో నష్టం వాటిల్లిందని ఆయన చెప్పారు. అలాగే మహబూబాబాద్ 14,669 ఎకరాలు, సూర్యాపేటలో 9,828 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వెల్లడించారు. మిగతా 22 జిల్లాల్లో అత్యల్పంగా 19 ఎకరాల నుంచి 3,288 ఎకరాల వరకూ నష్టం ఏర్పడిందని తుమ్మల పేర్కొన్నారు. పంట పరిహారం కింద ఎకరానికి రూ.10 వేల చొప్పున నేరుగా రైతు ఖాతాల్లోనే రూ.79.57కోట్లు వేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు.

## నితీశ్‌రెడ్డి , రింకు సింగ్ హాఫ్ సెంచరీలు.. బంగ్లా టార్గెట్ 222



దిల్లీ: బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టీ20లో టీమ్ఇండియా భారీ స్కోరు చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. తెలుగు కుర్రాడు ఆల్‌రౌండర్ నితీశ్ రెడ్డి (74బీ34 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్స్‌లు) మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు.రింకు సింగ్ (53బీ29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) కూడా మెరుపులు మెరిపించాడు. హార్దిక్ పాండ్య (32బీ 19 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. ఓపెనర్లు సంజు శాంసన్ (10), అభిషేక్ శర్మ(10) మొదటి మూడు ఓవర్లలోనే వెనుదిరిగారు. తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (8) కూడా నిరాశపర్చారు. బంగ్లా బౌలర్లలో తస్కిన్, తంజిమ్, ముస్తాఫిజుర్, రిషాద్ తలో రెండు వికెట్లు పడగొట్టారు.అభిషేక్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన నితీశ్ ఆరంభంలో నెమ్మదిగా ఆడాడు. మహ్మదుల్లా వేసిన ఇన్నింగ్స్ తొమ్మిదో ఓవర్ నుంచి నితీశ్ గేర్లు మార్చి ఆడాడు. ఈ ఓవర్‌లో ఓ సిక్స్, ఫోర్ రాబట్టిన అతడు.. రిషాద్ వేసిన తర్వాతి ఓవర్‌లో వరుసగా రెండు సిక్సర్లు బాదాడు. ఇదే ఓవర్‌లో రింకు సింగ్ ఫోర్, సిక్స్ కొట్టడంతో మొత్తం 24 పరుగులొచ్చాయి. ఈ క్రమంలోనే 10 ఓవర్లకు జట్టు స్కోరు 100 దాటింది. 27 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్న నితీశ్.. మెహిదీ హసన్ మిరాజ్ బౌలింగ్‌లో అలవోకగా మూడు సిక్స్‌లు, ఓ ఫోర్ బాదేశాడు. కానీ, ముస్తాఫిజుర్ వేసిన తర్వాతి ఓవర్‌లో స్లో బాల్‌కు భారీ షాట్ మిరాజ్‌కు క్యాచ్ ఇచ్చాడు. మరోవైపు, రింకు సింగ్ దూకుడు కొనసాగించాడు. తంజిమ్ బౌలింగ్‌లో వరుసగా 4,4,6 బాదేసి 26 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నాడు. తస్కిన్ వేసిన ఇన్నింగ్స్ 17వ ఓవర్‌లో చివరి బంతికి రింకు భారీ షాట్ ఆడి డీప్ మిడ్‌వికెట్‌లో జేకర్ అలీకి చిక్కాడు. తర్వాత టీమ్ఇండియా వేగంగా వికెట్లు కోల్పోయింది.

## రాణించిన మంధాన, హర్మన్‌ప్రీత్.. శ్రీలంక లక్ష్యం 173



దుబాయి: మహిళల టీ20 ప్రపంచకప్‌లో భాగంగా శ్రీలంకతో జరుగుతున్న మ్యాచ్‌లో భారత్ బ్యాటింగ్ ముగిసింది. నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి భారత్ 172 పరుగులు చేసింది.ఓపెనర్లు స్మృతి మంధాన (50బీ 38 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), షెఫాలి వర్మ (43బీ 40 బంతుల్లో 4 ఫోర్లు) రాణించారు. చివర్లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (52లిబీ27 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడింది. జెమీమా రోడ్రిగ్స్ (16), రిచా ఘోష్ (6లి) పరుగులు చేశారు. లంక బౌలర్లలో చమరి ఆటపట్టు, కంచన తలో వికెట్ పడగొట్టారు.

# సౌతాఫ్రికాకు ఊహించని షాకిచ్చిన ఐర్లాండ్



స్టిర్లింగ్ కెప్టెన్ ఇన్నింగ్స్.. సౌతాఫ్రికాను చిత్తు చేసిన ఐర్లాండ్ సౌతాఫ్రికాతో మూడో వన్డేల్లో ఐర్లాండ్ సంచలన విజయం సాధించింది. సఫారీ జట్టును 69 పరుగుల తేడాతో చిత్తు చేసింది. వన్డేల్లో సౌతాఫ్రికాపై ఐరిష్ టీమ్‌కు ఇది రెండో గెలుపు కావడం విశేషం. కాగా యూఏఈ వేదికగా ఐర్లాండ్- సౌతాఫ్రికా మధ్య అబుదాబి వేదికగా పరిమిత ఓవర్ల సిరీస్ జరిగింది. రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇరుజట్లు చెరో విజయంతో 1-1తో ట్రోఫీని పంచుకున్నాయి. ఇక మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తొలి రెండింటిలో సౌతాఫ్రికా వరుసగా 139, 174 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. ఈ క్రమంలో సోమవారం నాటి మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని ప్రొటీస్ జట్టుకు ఐర్లాండ్ ఊహించని షాకిచ్చింది.

### పాల్ స్టిర్లింగ్ కెప్టెన్ ఇన్నింగ్స్

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఐర్లాండ్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లలో బల్బిర్నీ 45 పరుగులతో రాణించగా.. కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ 88 రన్స్‌తో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. వన్‌డౌన్ బ్యాటర్ కర్టిస్ కాంఫర్(34) ఫర్వాలేదనిపించగా.. ఆ తర్వాతి స్థానంలో వచ్చిన హ్యారీ టెక్టార్ 60 పరుగులు చేశాడు. ఇక వికెట్ కీపర్ లోర్కాన్ టకర్ 26 పరుగులు చేయగా.. లోయర్ ఆర్డర్ సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమైంది. ఈ క్రమంలో నిర్ణీత 50 ఓవర్లలో ఐర్లాండ్ తొమ్మిది వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది.



లక్ష్య ఛేదనకు దిగిన సౌతాఫ్రికాకు ఆది నుంచే ఎదురుదెబ్బలు తగిలాయి. ఐరిష్ బౌలర్ల దెబ్బకు టాపార్డర్ కుదేలైంది.

### జేసన్ స్మిత్ పోరాటం వృథా

ఓపెనర్లు రియాన్ రెకెల్టన్(4), రీజా హెండ్రిక్స్(1), వన్‌డౌన్ బ్యాటర్ రాసీ వాన్ డెర్ డసెన్(3) పూర్తిగా విఫలమయ్యారు. మిగతా వాళ్లలో కైలీ వెరెన్నె 38, ట్రిస్టన్ స్టబ్స్ 20 పరుగులు చేయగా.. ఆరోస్థానంలో వచ్చిన జేసన్ స్మిత్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. 93 బంతుల్లో 91 పరుగులతో సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. అయితే, ఐరిష్ బౌలర్ల ధాటికి మిగతా వాళ్లు పెవిలియన్‌కు క్యూ కట్టడంతో స్మిత్ ఇన్నింగ్స్ వృథాగా పోయింది. 46.1 ఓవర్లలో 215 పరుగులకే సౌతాఫ్రికా ఆలౌట్ కావడంతో ఐర్లాండ్ విజయం ఖరారైంది. 69 పరుగుల తేడాతో ప్రొటీస్ జట్టుపై గెలుపొందింది. ఐర్లాండ్ బౌలర్లలో గ్రాహం హ్యూమ్, క్రెయిగ్ యంగ్ మూడేసి వికెట్లు పడగొట్టగా.. మార్క్ అదేర్ రెండు, ఫియాన్ హ్యాండ్, మాథ్యూ హంఫ్రేస్ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక ఈ మూడో వన్డేకు ముందే... సిరీస్ కోల్పోయినా సౌతాఫ్రికా ఆధిక్యాన్ని ఐర్లాండ్ 2-1కు తగ్గించగలిగింది. ఐరిష్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# అప్పటి వరకు రోహిత్ శర్మ రిటైర్మెంట్ చేయడు.. చిన్ననాటి కోచ్ కీలక ప్రకటన



రోహిత్ శర్మ సారథ్యంలో ఈ ఏడాది జూన్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్‌ను టీమిండియా కైవసం చేసుకుంది. ఈ చారిత్రాత్మక విజయం తర్వాత, రోహిత్ శర్మ టీ20 క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. అదే సమయంలో, ఇప్పుడు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడాల్సి ఉంది. ఈసారి కూడా ఫైనల్ ఆడేందుకు టీం ఇండియా పెద్ద పోటీదారుగా ఉంది. ఇటువంటి పరిస్థితిలో, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ తర్వాత రోహిత్ శర్మ వన్డే, టెస్ట్ నుంచి రిటైర్ కావచ్చునని సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే, అతని చిన్ననాటి కోచ్ దినేష్ లాడ్ కీలక స్టేట్మెంట్ ఇచ్చాడు.

### రోహిత్ శర్మపై దినేష్ లాడ్ కీలక ప్రకటన..

రోహిత్ శర్మ రిటైర్మెంట్ పుకార్లను దినేష్ లాడ్ తోసిపుచ్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోహిత్ రిటైర్మెంట్‌పై దినేష్ లాడ్ మాట్లాడుతూ, 'రోహిత్ శర్మ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటిస్తాడని నేను చెప్పడం లేదు. ఎందుకంటే వయసు పెరుగుతున్న కొద్దీ టెస్టుల నుంచి తప్పుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వన్డే క్రికెట్‌కు తనను తాను పూర్తిగా ఫిట్‌గా ఉంచుకోవాలనే కోరిక కూడా దీనికి కారణం కావొచ్చు. అయితే, రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచకప్ ఆడతాడని నేను హామీ ఇస్తున్నాను. రోహిత్ ఆడుతున్న క్రికెట్ అద్భుతం' అంటూ చెప్పుకొచ్చాడు.

### రోహిత్ 2027 వన్డే ప్రపంచకప్ ఆడతాడా?

గతేడాది రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా అద్భుత ప్రదర్శన చేసింది. టోర్నీలో టీమిండియా వరుసగా 10 మ్యాచ్‌లు గెలిచింది. అయితే, టైటిల్‌కు ఒక విజయం దూరంలో నిలిచింది. అయితే, కెప్టెన్ రోహిత్ శర్మ 11 మ్యాచ్‌ల్లో 54.27 సగటుతో 597 పరుగులు చేశాడు. అదే సమయంలో, %ాణ×% ప్రపంచ కప్ తదుపరి ఎడిషన్ 3 ఏళ్ల తర్వాత అంటే 2027లో ఆడాల్సి ఉంది. దీని ప్రకారం వచ్చే ప్రపంచకప్ నాటికి రోహిత్‌కి 39 ఏళ్లు నిండుతాయి. టోర్నమెంట్ సెప్టెంబర్, నవంబర్ మధ్య మాత్రమే ఆడితే, అతని వయస్సు 40 సంవత్సరాలు. ఇలాంటి పరిస్థితుల్లో రోహిత్ 2027 ప్రపంచకప్ ఆడాలంటే ఫిట్‌నెస్‌పై చాలా శ్రమించాల్సి ఉంటుంది. 2023 ఫైనల్‌లో ఓటమి గురించి దినేష్ లాడ్ మాట్లాడుతూ, 'రోహిత్ ఫైనల్‌లో ఓటమి తర్వాత ఉద్వేగానికి లోనయ్యాడు. కానీ, అతను తన దేశం కోసం ఆడాలని ఎల్లప్పుడూ కోరుకుంటాడు. భవిష్యత్తులో కూడా అతను దేశం కోసం ఆడాలి. ఆ రోజు పక్కన పెడితే, రోహిత్ శర్మకు మొదటి నుంచి ఆత్మవిశ్వాసం ఉంటుంది. ప్రపంచకప్ మొత్తంలో రోహిత్ సానుకూలతతో బ్యాటింగ్ చేయడం మీరు చూశారు. ఓటమి తర్వాత అతను భయపడ్డాడు. ఎందుకంటే ఇది ప్రపంచకప్‌లో ఫైనల్ మ్యాచ్. అన్ని మ్యాచ్‌లు గెలిచి. ఇక్కడి వరకు వచ్చింది. ఆ మ్యాచ్‌లో అతి పెద్ద విషయం ఏమిటంటే రోహిత్ తొందరగానే ఔటయ్యాడు" అంటూ చెప్పుకొచ్చాడు.

# ఐపీఎల్‌లో విలువ పెరిగింది



## 'అన్‌క్యాప్డ్' నుంచి 'క్యాప్డ్'గా మారిన నితీశ్ కుమార్ రెడ్డి, మయాంక్ యాదవ్ కొనసాగిస్తే కనీస విలువ రూ.11 కోట్లు ,ఫ్రాంచైజీలు అట్టిపెట్టుకుంటాయో లేదో!

భారత క్రికెట్ జట్టు తరఫున అంతర్జాతీయ మ్యాచ్ ఆడాలనేది ప్రతీ యువ క్రికెటర్ కల. ప్రతిభకు తోడు శ్రమ, పట్టుదల, పోరాటంతో సత్తా చాటి గుర్తింపు తెచ్చుకున్న ఇద్దరు కుర్రాళ్లకు ఆదివారం అలాంటి గొప్ప అవకాశం వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి, ఢిల్లీ పేస్ బౌలర్ మయాంక్ యాదవ్ బంగ్లాదేశ్‌తో తొలి టి20 మ్యాచ్ ద్వారా అరంగేట్రం చేశారు. ఇప్పుడు ఈ ఇద్దరు ఆటగాళ్ల టీమిండియా తరఫున 'బ్లూ జెర్సీ'లో ఆడటం మాత్రమే కాదు... వచ్చే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో కూడా తమ విలువను అమాంతం పెంచుకున్నారు. వీరిద్దరిని వచ్చే సీజన్ కోసం భారీ మొత్తం చెల్లించి ఆయా ఫ్రాంచైజీలు కొనసాగిస్తాయా అనేది ఆసక్తికరం. ఐపీఎల్-2025 వేలానికి ముందు ఫ్రాంచైజీలు తాము కొనసాగించే ఆటగాళ్ల పేర్లను వెల్లడించేందుకు ఈ నెల 31 వరకు గడువు విధించారు. ఆదివారం బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టి20 మ్యాచ్‌లో నితీశ్ కుమార్ రెడ్డి, మయాంక్ యాదవ్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టారు. ఈ సిరీస్‌కు ముందు వరకు వీరిద్దరు 'అన్‌క్యాప్డ్' ప్లేయర్లే. ఇప్పుడు భారత్‌కు ప్రాతినిధ్యం వహించడంతో 'క్యాప్డ్' ప్లేయర్లుగా మారిపోయారు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం గత ఐపీఎల్‌లో ఆడి వచ్చే ఐపీఎల్ వేలానికి ముందు భారత్‌కు ఆడితే 'క్యాప్డ్ ప్లేయర్'గా అతనికి సంబంధించిన వేలం నిబంధనలన్నీ మారిపోతాయి. 2024 సీజన్‌లో నితీశ్ రెడ్డి సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున, మయాంక్ యాదవ్ లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఆడారు.

### నిబంధనలు ఇలా...

ఐపీఎల్-2025 కోసం గరిష్టంగా ఆరుగురు ఆటగాళ్లను టీమ్‌కు కొనసాగించేందుకు అవకాశం ఉంది. ఇందులో కనీసం ఒకరైనా 'అన్‌క్యాప్డ్' ప్లేయర్ అయి ఉండాలి. కొనసాగించే తొలి ముగ్గురు ప్లేయర్లకు వరుసగా రూ.18 కోట్లు, రూ. 14 కోట్లు, రూ.11 కోట్లు చొప్పున ఫ్రాంచైజీలు చెల్లించాలి. ఆ తర్వాత నాలుగో, ఐదో ఆటగాడికి ఇదే వరస కొనసాగుతుంది. అంటే రూ. 18 కోట్లు, రూ.14 కోట్లు ఇవ్వాలి. ఈ ఐదుగురు అంతర్జాతీయ ప్లేయర్లు అయి ఉంటే ఆరో ఆటగాడు కచ్చితంగా 'అన్‌క్యాప్డ్' అవుతాడు. అతనికి కనీసం రూ.4 కోట్లు ఇవ్వాలి. ఐదుగురుని అట్టి పెట్టుకోకుండా ముగ్గురు చాలు అని భావించే ఫ్రాంచైజీలకు అవకాశం

ఇచ్చేందుకు కూడా రెండు దశలుగా ఈ మొత్తాలను నిర్ణయించారు.

వీరికి అవకాశం ఉందా...

నితీశ్ రెడ్డి గత ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ తరఫున మంచి ప్రదర్శనతో గుర్తింపు తెచ్చుకున్నాడు. 142.92 స్ట్రయిక్‌రేట్‌తో పరుగులు చేసిన అతను ఏకంగా 21 సిక్సర్లు బాదాడు. దీని ప్రకారం చూస్తే 'అన్‌క్యాప్డ్'గా అతడిని కనీసం రూ. 4 కోట్లకు హైదరాబాద్ కొనసాగించే అవకాశం కనిపించింది. అయితే ఇప్పుడు క్యాప్డ్ కావడంతో తొలి ఐదుగురు ఆటగాళ్లలో ఒకరిగా ఎంచుకోవాలి. కమిన్స్, హెడ్, క్లాసెన్, అభిషేక్ శర్మవంటి ఆటగాళ్లు ఉన్న నేపథ్యంలో నితీశ్‌ను కనీసం ఐదో ఆటగాడిగా రూ. 11 కోట్లకు కొనసాగిస్తారా అనేది సందేహమే! అతడిని విడుదల చేసి వేలంలో 'రైట్ టు మ్యాచ్' ద్వారా సొంతం చేసుకునేందుకు సన్‌రైజర్స్‌కు మరో అవకాశం ఉంటుంది. మయాంక్ విషయంలో మాత్రం లక్నో సానుకూలంగా ఉండవచ్చు. గత సీజన్‌లో ఆడింది నాలుగు మ్యాచ్‌లే అయినా అతను తన వేగంతో ఎంతో ప్రభావం చూపించాడు. కేవలం 12.14 సగటుతో 7 వికెట్లు తీశాడు. ఇప్పుడు భారత్ తరఫున ఆడిన తర్వాత అలాంటి ఆటగాడిని వదులుకునేందుకు సూపర్ జెయింట్స్ ఇష్టపడకపోవచ్చు. లక్నో




మెంటార్‌గా ఉన్న జహీర్ ఖాన్ కూడా మయాంక్‌పై ఆసక్తి చూపిస్తున్నట్లు సమాచారం. కాబట్టి కనీసం ఐదో ప్లేయర్‌గా రూ.11 కోట్లు చెల్లించి తమతో కొనసాగించవచ్చు. ఇద్దరిలో ఎవరినీ ఇరు జట్లు కొనసాగించకపోయినా...వేలంలోకి వెళితే భారీ మొత్తం లభించేందుకు కూడా ఆస్కారం ఉంది.

### కల నిజమైంది: నితీశ్ రెడ్డి

గ్వాలియర్: భారత జట్టు తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టిన నితీశ్ కుమార్ రెడ్డి, మయాంక్ యాదవ్ సంతోషం వెలిబుచ్చారు. తమ కెరీర్‌లో ఇది అత్యుత్తమ క్షణంగా అభివర్ణించారు. తమపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఎంతో ప్రోత్సహించినట్లు ఈ ఇద్దరు యువ ఆటగాళ్లు వెల్లడించారు. 'భారత్‌లో క్రికెట్ ఆడే ఎవరికైనా ఇది అద్భుతంలాగే అనిపిస్తుంది. టీమిండియా తరఫున ఆడే అవకాశం రావడంతో నా కల నిజమైనట్లుగా భావించాను. సహజంగానే కొంత ఉత్కంఠ, ఆందోళన ఉన్నా ఆ తర్వాత మెల్లగా ఆటను ఆస్వాదించాను. నాకూ, నా కుటుంబానికి ఇది గర్వకారణమైన క్షణం. టీమ్‌లో చాలా మంది సీనియర్ ఆటగాళ్లతో పాటు కోచింగ్ బృందం నుంచి మంచి మద్దతు లభించింది. బౌలింగ్‌లోనూ నాకు మంచి సూచనలు లభించాయి. కెప్టెన్ సూర్య నాపై ఎలాంటి ఒత్తిడి దరి చేరకుండా ప్రశాంతంగా బౌలింగ్ చేసే అవకాశం కల్పించాడు. తొలి మ్యాచ్ అనిపించకుండా స్వేచ్ఛగా ఆడమని చెప్పాడు' అని నితీశ్ రెడ్డి వివరించాడు. తొలి మ్యాచ్‌లో మయాంక్ కూడా భావోద్వేగభరితమయ్యాడు. 'నేను మ్యాచ్ ఆడుతున్నానని తెలియగానే గత నాలుగు నెలలు నా కళ్ల ముందు మెదిలాయి. పైగా గాయం నుంచి కోలుకొని వస్తున్నాను కాబట్టి అదనపు ఒత్తిడి నాపై ఉంది. అయితే కెప్టెన్ సూర్య నేను రనప్ తీసుకుంటున్న సమయంలో నా వద్దకు వచ్చి నువ్వు ఎలా బౌలింగ్ చేయగలనని భావిస్తోవో అలాగే చేయి అతని ధైర్యం నింపాడు. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్‌తో గతంలో పని చేసిన అనుభవం కూడా పనికొచ్చింది' ని మయాంక్ చెప్పాడు.

# యన్‌సిఎ లో టీమిండియా స్టార్ క్రికెటర్.. కారణం ఇదే!

టీమిండియా స్టార్ క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్ రంజీ ట్రోఫీ 2024-25 ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు సమాచారం. ఈ ఇరానీ కప్ హీరో బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ(ఎన్సీఏ)కి చేరుకున్నట్లు తెలుస్తోంది. కాగా ఇటీవల స్వదేశంలో బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపికైన సర్ఫరాజ్ ఖాన్ తుదిజట్టులో మాత్రం చోటు దక్కించుకోలేకపోయాడు.

### డబుల్ సెంచరీ

ఈ క్రమంలో దులిప్ ట్రోఫీ తాజా ఎడిషన్‌తో పాటు... ఇరానీ కప్-2024లో ముంబై తరఫున బరిలోకి దిగాడు. లక్నోలో అక్టోబరు 1-5 వరకు రెస్ట్ ఆఫ్ ఇండియాతో జరిగిన ఈ రెడ్‌బాల్ మ్యాచ్‌లో డబుల్ సెంచరీతో చెలరేగాడు. తద్వారా ముంబై ఇరానీ కప్ టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 222 పరుగులతో అజేయంగా నిలిచిన సర్ఫరాజ్ ఖాన్.. న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు టీమిండియా సెలక్టర్లకు సవాల్ విసిరాడు. ఈ నేపథ్యంలో అతడిని బీసీసీఐ.. ఎన్సీఏకు పంపించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సమాచారం. కివీస్‌తో సిరీస్‌కు అతడిని పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఈ ఏడాది ఇంగ్లండ్‌తో సొంతగడ్డపై టెస్టు సిరీస్ సందర్భంగా సర్ఫరాజ్ ఖాన్ అరంగేట్రం చేసిన విషయం తెలిసిందే.


### స్ట్రాంగ్‌గా రీ ఎంట్రీ

కేఎల్ రాహుల్ గాయం కారణంగా దూరం కావడంతో అతడి స్థానంలో జట్టులోకి వచ్చిన ఈ ముంబై బ్యాటర్ వరుస అర్ధ శతకాలతో దుమ్మురేపాడు. అయితే, బంగ్లాతో సిరీస్ సందర్భంగా రాహుల్ తిరిగి రావడంతో అతడికి మళ్లీ మొండిచేయి ఎదురైంది. అయితే,ఈసారి మరింత స్ట్రాంగ్‌గా రీ ఎంట్రీ ఇచ్చేందుకు చేయి ఎదుసర్ఫరాజ్ సిద్ధమైపోయాడు. కాగా ఇప్పటికే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023-25 ఫైనల్‌కు చేరువైన టీమిండియా.. బంగ్లాతో టీ20 సిరీస్ తర్వాత న్యూజిలాండ్‌తో మూడు టెస్టులు ఆడనుంది. అక్టోబరు 16 నుంచి ఈ సిరీస్ ఆరంభం కానుంది. అయితే, అక్టోబరు 11 నుంచే రంజీల్లో ముంబై తమ ప్రయాణం మొదలుపెట్టబోతోంది. బరోడాతో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. దీంతో సర్ఫరాజ్ ఖాన్ ఈ మ్యాచ్‌కు దూరం కానున్నట్లు పీటీఐ వెల్లడించింది.





# వైట్ సారీలో బుట్టబొమ్మ గుబులు పుట్టించేలా!



ఫ్యాషన్ వరల్డ్ లో ముంబై బ్యూటీ పూజాహెగ్డే ఓ స్పెషలిస్ట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. అమ్మడి ఎంపికలు అమెలో బ్యూటీని అంతకంతకు హైలైట్ చేస్తుంటాయి. కటౌట్ కి తగ్గట్టు కంటెంట్ ఉంటుంది. సొగసరి ఎంపిక చేసుకునే దుస్తులే అందాన్ని రెట్టింపు చేస్తుంటాయి. హైట్..వెయిట్ కి తగ్గట్టు అలంకరణ విషయంలో ఎంతో శ్రద్ద తీసుకుంటుంది. డిజైనర్ దుస్తులైనా...సంప్రదాయ వస్త్రాలైనా బుట్ట బొమ్మ ధరించిందంటే ఆ దుస్తులకే వన్నె వచ్చేస్తుంది. తాజాగా సొగసరి చీరందంలో తళుకులీనింది. ఇదిగో ఇక్కడిలో తెలుపు చీర..రవికలో అగ్గిరాజేస్తుంది. పూజ స్కిన్ టోన్ ని తెలుపు అందం పర్ఫెక్ట్ గా మ్యాచ్ చేసింది. సాధారణ తెలుపు వర్ణం పలుచని చీరపై పొడి డిజైన్ తో కూడిన బ్లౌజు ఎంపిక చేసుకుంది. సారీ కంటే అమ్మడి స్కిన్ టోన్ సారీని డామినేట్ చేస్తుంది. ఇక అమ్మడు ఎంపిక చేసుకున్నయాక్సరీస్ మరింత అందంగా తీర్చిదిద్దాయి. చెవులకు ఎంపిక చేసుకున్న దిద్దులు మరింత పెద్దవిగా పేస్ ని మ్యాచ్ చేస్తున్నాయి. నుదిటిన తెలుపు రంగు స్టికర్ పెట్టుకుంది. మ్యాకప్ సైతం లైట్ గా వేసుకుంది. పెదాలకు పూసిన లిప్ స్టిక్ ప్రతీది చీరని మ్యాచ్ చేస్తూ అలంకరించుకున్నవే. చీరందంలో అమ్మడు వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. ఒక్కో పిక్ లో ఒక్కో ప్రత్యేకతను హైలైట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఇక పూజా కెరీర సంగతి చూస్తే..టాలీవుడ్ నుంచి ఎంత సాలిడ్ గా వెళ్లిందో? అంతే సాలిడ్ గా అమ్మడు సౌత్ లో కంబ్యాక్ అవుతోన్న విషయం తెలిసిందే. యువ సామ్రాట్ నాగచైతన్య సరసన ఓ కొత్త సినిమాకి ఇటీవలే సంతకం చేసింది. అతి త్వరలోనే ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. అలాగే కోలీవుడ్ లో సూర్య 44వ చిత్రంలోనూ పూజ అవకాశం అందుకుంది.


# 'శ్వాగ్' శ్వాగ్

'శ్వాగ్' మూవీ రివ్యూ

నటీనటులు: శ్రీ విష్ణు-రీతూ వర్మ-మీరా జాస్మిన్-దక్ష నగార్కర్-వడివుక్కరసి-గోపరాజు రమణ-సునీల్-రవిబాబు-గెటప్ శీను-పృథ్వీ-శరణ్య ప్రదీప్ తదితరులు

సంగీతం: వివేక్ సాగర్

ఛాయాగ్రహణం: వేదరామన్ శంకరన్ నిర్మాత: టి.జి.విశ్వప్రసాద్




రచన-దర్శకత్వం: హసిత్ గోలి వైవిధ్యమైన సినిమాలతో హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటుడు శ్రీ విష్ణు. అతడి నుంచి వచ్చిన కొత్త చిత్రం.. శ్వాగ్. ఇంతకుముందు శ్రీ విష్ణుతో 'రాజ రాజ చోర' లాంటి సక్సెస్ ఫుల్ మూవీని అందించిన హసిత్ గోలి ఈ చిత్రాన్ని రూపొందించడంతో దీనిపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. క్రేజీ టీజర్.. ట్రైలర్లతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన 'శ్వాగ్' ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: ఘన చరిత్ర ఉన్న శ్వాగణిక వంశానికి చెందిన భారీ నిధిని వారి వారసులకు అందించాలని మరో వంశానికి చెందిన ప్రతినిధులు ఎదురు చూస్తుంటారు. కానీ శ్వాగణిక వంశ వారసులెవరన్నదే అంతుబట్టకుండా ఉంటుంది. ఈ స్థితిలో ఎస్ఐగా పని చేసే భవబూతి (శ్రీ విష్ణు).. అనుభూతి (రీతూ వర్మ) వేర్వేరుగా తామే శ్వాగణిక వంశ వారసులమని వస్తారు. తర్వాత వీరికి సింగ (శ్రీ విష్ణు) కూడా తోడవుతాడు. వారిలో ఎవరు నిజమైన వారసులనే విషయం తేల్చడానికి కొన్ని పరీక్షలు చేస్తారు. ఈ క్రమంలో అనేక మలుపులు చోటు చేసుకుంటాయి. ఆ మలుపులేంటి.. ఇంతకీ శ్వాగణిక వంశ చరిత్ర ఏంటి.. ఇంతకీ ఈ వంశానికి నిజమైన వారసులెవరు.. ఈ నిధి ఎవరికి దక్కింది.. ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

కథనం-విశ్లేషణ:

శ్వాగ్.. ఈ పేరుతో ఓ సినిమా తెరకెక్కడమే చిత్రం. దానికి 'శ్వాగణిక వంశానికి స్వాగతం' అంటూ పెట్టిన క్యాప్షన్ ఇంకా చిత్రంగా అనిపించింది. శ్వాగ్ అంటూ ట్రెండీగా అనిపించే టైటిల్ పెట్టి.. రాజులు రాజ్యాలు వంశాలు అంటూ పాత విషయాలతో కథ నడిపించడమేంటా అనే ఆశ్చర్యం ప్రేక్షకుల్లో కలిగింది. కథేంటో అర్థం కాకపోయినా క్రేజీగా అనిపించిన టీజర్.. ట్రైలర్ 'శ్వాగ్' వ్యవహారమేంటో చూడాలన్న కుతూహలం ఏర్పడింది. హసిత్ గోలి ప్రేక్షకులు ఊహించలేని మలుపులున్న ఒక క్రేజీ కథతో విన్యాసం చేయాలని ప్రయత్నించాడు. కానీ ఐడియా ఎంత క్రేజీగా ఉన్నా.. దాన్ని అర్థమయ్యేలా.. ఆసక్తి రేకెత్తించేలా నరేట్ చేయడంలోనే సినిమా సక్సెస్ ఆధారపడి ఉంది. ఐతే ప్రేక్షకులకు కొత్తగా ఏదో ఇవ్వాలనే హసిత్ ప్రయత్నం మెచ్చదగిందే అయినా.. ప్రేక్షకకుల ఆసక్తిని నిలిపి ఉంచలేని కథనం.. సన్నివేశాల్లో గందరగోళం వల్ల 'శ్వాగ్' అంచనాలను అందుకోలేకపోయింది. అలా అని ఇది తీసిపడేయదగ్గ సినిమా అయితే కాదు. రొటీన్ కు భిన్నమైన సినిమా చూడాలనుకునేవారిని ఇది ఎంగేజ్ చేస్తుంది. 'శ్వాగ్' ప్రోమోలు చూస్తే ఇది ఆడ-మగ తేడాల గురించి చర్చిస్తూ.. ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు నేపథ్యంలో నడిచే కథలా అనిపిస్తుంది. దాని మీద కొంత కథ నడిచినా.. అంతకుమించిన విషయం ఇందులో ఒకటి ఉంది. ఆడ.. మగ కాని వ్యక్తులు కుటుంబం నుంచి సమాజం వరకు ఎదుర్కొనే ఇబ్బందులు.. వివక్ష గురించి ఇందులో చాలా హృద్యంగా చెప్పే ప్రయత్నం చేశాడు హసిత్ గోలి. సమాజంలో ఆడవాళ్ల కంటే వీళ్లు ఎదుర్కొనే వివక్ష పెద్దదని.. ఇది ఇంటి నుంచే మొదలవుతుందని.. ఏ రకమైన లింగ వివక్షా సమర్థనీయం కాదని చెప్పడం ఈ కథ ఉద్దేశం. ఐతే మన మెదళ్లలో ఏళ్ల నుంచి నాటుకుపోయిన అభిప్రాయాల కారణంగా ఇలాంటి విషయాలు తెర మీద చర్చిస్తే కొంత ఇబ్బందిగా అనిపించడం సహజం. 'శ్వాగ్'ను ఒక క్రేజీ ఎంటర్టైనర్ గా భావించి థియేటర్లకు వెళ్లే ప్రేక్షకులకు ఈ అంశం షాక్ ఇస్తుంది. హసిత్ గోలి ఒక నిబద్ధతతో ఈ టాపిక్ ను డీల్ చేశాడని అర్థమవుతుంది. కానీ వినోదాన్ని ఆశించే ప్రేక్షకులకు మెలో డ్రమటిక్ మూవీని చూపించడం రుచించకపోవచ్చు. కానీ కాస్త మనసు పెట్టి చూస్తే ఆ అంశం హృద్యంగా అనిపిస్తుంది. ఈ అంశాన్ని ప్రేక్షకులందరూ ఒకేలా తీసుకోకపోవచ్చు. అదే సమస్య. 400 ఏళ్ల కిందటి నేపథ్యంతో మొదలుపెట్టి ఇప్పటి కాలం వరకు వివిధ దశల్లో 'శ్వాగ్' కథను నడిపించాడు దర్శకుడు. శ్వాగణిక అనే వంశానికి చెందిన భారీ నిధిని ఎవరు చేసుకుంటారనే నేపథ్యంలో ఈ కథను మొదలుపెట్టిన తీరు ఆసక్తి రేకెత్తిస్తుంది. భవభూతి.. అనుభూతి.. సింగ.. ఈ ముగ్గురి పాత్రలకు సంబంధించిన బ్యాక్ స్టోరీలతో ప్రథమార్ధం సాగుతుంది. ఇందులో భవభూతి కథ ఆసక్తి రేకెత్తిస్తుంది. తన భార్యగా చేసిన మీరా జాస్మిన్ నటన.. తన పాత్ర సినిమాకు పెద్ద బలం. ఆ ఎపిసోడ్ వరకు ఆసక్తికరంగా డీల్ చేసిన హసిత్.. అనుభూతి.. సింగ్ పాత్రల విషయంలో మాత్రం నిరాశపరిచాడు. నరేషన్లో కన్ఫ్యూజన్ ప్రేక్షకులకు కొంత చికాకు పెడుతుంది. ఐతే పడుతూ లేస్తూ సాగే 'శ్వాగ్' ప్రథమార్ధం విరామ సమయానికి మంచి మలుపు తీసుకుంటుంది. ఆడ వేషంలో శ్రీవిష్ణు పాత్ర ప్రవేశంతో సినిమా ఆసక్తికరంగా మారుతుంది. ఇంటర్వెల్ క్రేజీగా అనిపిస్తుంది. ఇక ద్వితీయార్ధంలో ఒకప్పుడున్న మాతృస్వామ్య వ్యవస్థ గిట్టని ఓ రాజు.. దాన్ని మార్చి పితృస్వామ్య వ్యవస్థను ఎలా నెలకొల్పాడు అన్నది కొంచెం క్రేజీగా చూపించాడు హసిత్ ఇందులో. ఐతే రాజుల కాలం నాటి ఆ ఎపిసోడ్ ఫన్నీగా అనిపిస్తుంది తప్ప కథకు అవసరమైన బలాన్ని తీసుకురాలేకపోయింది. ఇక శ్రీ విష్ణునే పోషించిన హిజ్రా పాత్ర మీదే ద్వితీయార్ధంలో చాలా వరకు కథ నడుస్తుంది. అది పూర్తిగా ఎమోషనల్ టచ్ తో సాగడం వల్ల ద్వితీయార్ధం ప్రేక్షకులకు భారంగా అనిపిస్తుంది. రాను రాను కథలో వేగం మరీ నెమ్మదించడంతో ప్రేక్షకులు బోర్ ఫీలవుతారు. కానీ తర్వాత ఏం జరుగుతుంది.. ఈ కథ ఎలా ముగుస్తుంది అనే ఆసక్తి ప్రేక్షకులను చివరి వరకు కూర్చునేలా చేస్తుంది. పతాక సన్నివేశాలు బాగున్నాయి. అక్కడ మంచి డైలాగులు పడ్డాయి. చివరగా ఇచ్చిన సందేశం గొప్పగా అనిపిస్తుంది. ఈ కథను ఇంకా వినోదాత్మకంగా.. గందరగోళం తగ్గించి చెప్పాల్సిందనిపిస్తుంది. భిన్న పాత్రల్లో శ్రీ విష్ణు పెర్ఫామెన్స్ అదిరిపోయినా.. కథ కొత్తగా అనిపించినా.. ఇచ్చిన సందేశం బాగున్నా.. ఏదో మిస్ అయిన ఫీలింగ్ కలుగుతుంది 'శ్వాగ్'లో.



నటీనటులు: శ్రీ విష్ణుకు ఇది కెరీర్లో ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమా. ఐదు భిన్నమైన పాత్రలు.. వాటిలో మరెన్నో వేషాలతో అతను ప్రేక్షకులను విస్మయానికి గురి చేస్తాడు. ఏ పాత్రకు ఆ పాత్ర వేరుగా అనిపించేలా అతను పెర్ఫామ్ చేసిన తీరు అసామాన్యం. ముఖ్యంగా హిజ్రా పాత్రలో విష్ణు అప్పీయరెన్స్.. తన నటన గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇలాంటి పాత్రను ఇంత కన్విన్సింగ్ గా చేయడం చిన్న విషయం కాదు. మిగతా పాత్రల్లోనూ తను రాణించాడు. ఆయా పాత్రలకు తగ్గట్లుగా మేకప్.. హావభావాల విషయంలో అతనెంత కష్టపడి ఉంటాడో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి భిన్నమైన కథకు ఓకే చెప్పడం కూడా అభినందనీయం. మీరా జాస్మిన్ రెండో ఇన్నింగ్స్ లో బెస్ట్ రోల్ చేసింది. ఆమె చూడ్డానికి చక్కగా అనిపించడమే కాక.. చక్కగా నటించి మెప్పించింది. రీతూ వర్మ పాత్ర అనుకున్నంత స్థాయిలో లేదు. మహారాణిగా కాసేపు ఓకే అనిపించినా.. అక్కడ తన పరిధి తగ్గిపోయింది. మోడర్న్ అమ్మాయిగా తన పాత్ర.. నటనలో ఏమంత్ర ప్రత్యేకత కనిపించదు. దక్ష నగార్కర్ క్యారెక్టర్ నామమాత్రం. వడి వుక్కరసి.. గోపరాజు రమణ సహాయ పాత్రల్లో ఆకట్టుకున్నారు. సునీల్ జస్ట్ ఓకే అనిపించాడు. రవిబాబు.. గెటప్ శీను బాగానే చేశారు. మిగతా నటీనటులు మామూలే. సాంకేతిక వర్గం: నవతరం దర్శకులు రూపొందించే ఇలాంటి వైవిధ్యమైన చిత్రాలకు వివేక్ సాగర్ ఆస్థాన సంగీత దర్శకుడు అయిపోయాడు. అతను ఎప్పట్లాగే నేపథ్య సంగీతంతో ఆకట్టుకున్నాడు. ఆద్యంతం మంచి జోష్ తో నడుస్తుంది సంగీతం. ఐతే పాటలు ఇంకా మెరుగ్గా ఉండాల్సింది. శ్రీ విష్ణు-మీరా జాస్మిన్ మధ్య వచ్చే మెలోడీ కొంచెం ప్రత్యేకంగా అనిపిస్తుంది. మిగతా పాటలు సాధారణం. వేదరామన్ శంకరన్ ఛాయాగ్రహణం బాగుంది. నిర్మాణ విలువలు సినిమాకు పెద్ద ప్లస్. ఇలాంటి కథను నమ్మి రాజీ లేకుండా నిర్మించడం అభినందనీయం. హీరో-దర్శకుడు కాంబినేషన్ చూసి ఇది చిన్న సినిమా అనుకుంటాం కానీ.. ఆ ఫీలింగ్ రాకుండా రిచ్ గా తీశారు. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ హసిత్ గోలి స్క్రిప్ట విషయంలో ఎంతో కసరత్తు చేసిన విషయం అర్థమవుతుంది. ప్రేక్షకుల అంచనాలకు అందని విధంగా కథను నడిపించాలనే అతడి తపన ప్రశంసనీయం. కానీ ఎంత కొత్తగా ప్రయత్నించినా.. అది కన్విన్సింగ్ గా ఉండడం కీలకం. 'శ్వాగ్' ఆ విషయంలోనే తడబడింది. విడివిడిగా కొన్ని ఎపిసోడ్ల వరకు ఓకే అనిపించినా.. ఓవరాల్ గా 'శ్వాగ్'తో హసిత్ అంచనాలను అందుకోలేకపోయాడు. చివరగా: శ్వాగ్.. క్రేజీ కథలో సోసో కథనం రేటింగ్-2.5/5



# గాజులు కాదు గవ్వలు.. త్రిప్తీ స్టన్నింగ్ ఎలివేషన్



యానిమల్ చిత్రంలో అద్భుత నటనతో యువ హృదయాలను దోచుకుంది త్రిప్తి దిమ్రీ. సందీప్ వంగా ఈ అమ్మడిని తెరపై చూపించిన విధానం ఒక కిక్కు. ఒకే ఒక్క బ్లాక్ బస్టర్ తో త్రిప్తీ ఫేట్ అమాంతం మారిపోయింది. ఒక్కో ప్రాజెక్ట్ కోసం కోట్లాది రూపాయల పారితోషికాన్ని ఈ బ్యూటీ అందుకుంటోంది. ఇప్పటికిప్పుడు ఆషిఖి 3 , ధడక్ 2 సహా పలు సీక్వెల్ చిత్రాల్లో నటిస్తోంది. మరోవైపు స్టార్ హీరోల సినిమాల్లోను ఐటమ్ నంబర్లకు సంతకాలు చేస్తోంది. సామాజిక మాధ్యమాల్లో ప్రకటనల ద్వారాను త్రిప్తీ బాగానే ఆర్జిస్తోంది. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ యూత్ కి నిరంతర ట్రీట్ ని అందిస్తోంది. త్రిప్తీ తాజా ఫోటోషూట్ ఇప్పుడు ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. అందమైన డిజైనర్ పరికిణీ.. దానికి కాంబినేషన్ గా క్రీమ్ కలర్ బ్లౌజ్ లో త్రిప్తీ రియల్ స్టన్నర్ గా కనిపిస్తోంది. ముఖ్యంగా త్రిప్తీ జడలు హెయిర్ కట్.. దానికి కాంబినేషన్గా చేతులకు బరువైన డిజైనర్ గాజులు, కంకణాలతో తన లుక్ ని మరింతగా ఎలివేట్ చేసాయి. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. త్రిప్తీ స్టన్నింగ్ లుక్ కి యువతరం ఫిదా అయిపోతోంది. బ్యూటిఫుల్.. లవ్ లీ అంటూ హార్ట్ ఈమోజీలను అభిమానులు షేర్ చేస్తున్నారు. త్రిప్తీ నటించిన పలు చిత్రాలు విడుదల కావాల్సి ఉంది. తన సహనటుడు రాజ్కుమార్ రావుతో కలిసి విక్కీ ఔర్ విద్యా కా వో వాలా వీడియోను ప్రచారం చేయడంలో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం 90ల నాటి కొత్తగా పెళ్లయిన జంట పోగొట్టుకున్న సెలి టేప్ గురించిన కామెడీ. టైటిల్ జంటగా రాజ్కుమార్ - త్రిప్తి లతో పాటు ఈ చిత్రంలో మల్లికా షెరావత్, విజయ్ రాజ్, రాకేష్ బేడి, అర్చన పురాణ్ సింగ్, టికు తల్సానియా, ముఖేష్ తివారీ కూడా నటించారు. విక్కీ ఔర్ విద్యా కా వో వాలా వీడియో అక్టోబర్ 11 న థియేటర్లలో విడుదల కానుంది. అలియా భట్ జిగ్రాతో ఈ మూవీ ఢీకొంటుంది.

# నిధి అగర్వాల్.. పట్టుచీరలో చందమామలా..

నిధి అగర్వాల్ ఎప్పటికప్పుడు తన గ్లామరస్ ఫోటోషూట్లతో అభిమానులను కట్టిపడేస్తోంది. ఇటీవల షేర్ చేసిన ఫొటోలలో ఆమె సంప్రదాయ చీరలో పట్టు చీర కట్టుకుని, అందమైన ఆభరణాలు ధరించి కనిపిస్తోంది. ఆమె పసుపు రంగు చీరలో, విభిన్నమైన ఆభరణాలతో తన అందాన్ని మరింత హైలైట్ చేయడం జరిగింది. నిధి సింపుల్ అండ్ ఎలిగెంట్ లుక్తో తన అభిమానులను మరోసారి అలరించింది. ఈ ఫోటోల్లో నిధి అగర్వాల్ సంప్రదాయ లుక్కి తోడు, ఆమె పెట్టుకున్న గజరాలు, అందమైన నగలు ఆమెను మరింత రాచరికమైన లుక్కి చేరువ చేశాయి. సోషల్ మీడియాలో ఆమె అభిమానులు ఈ లుక్కి ఫిదా అయ్యారు. ' 'Yes, I am their Bangaram" అనే క్యాప్షన్తో ఈ ఫోటోను షేర్ చేసిన నిధి తన గ్లామర్కి ఎలాంటి సరిహద్దు ఉండదని మరోసారి నిరూపించింది. ప్రస్తుతం 'హరిహర వీరమల్లు' సినిమాలో పవన్ కళ్యాణ్ సరసన నటిస్తూ ఉన్న నిధి అగర్వాల్, తన కెరీర్లో దూసుకుపోతుంది. ప్రస్తుత తెలుగు సినిమాల్లో మంచి స్థానం సంపాదించుకున్న నిధి, వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఈ చీరలో కనిపించిన ఆమె లుక్కి సంబంధించిన ఫోటోలు అభిమానుల నుంచి విపరీతమైన రెస్పాన్స్ అందుకుంటున్నాయి. నిధి అగర్వాల్ నటనతో పాటు తన ఫ్యాషన్ ఎంపికలతో కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోందికర్షిస్తోం. టాలెంట్తో పాటు గ్లామర్కి కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వడం వల్లే ఆమెకు ఇంతటి ఫాలోయింగ్ ఉందని చెప్పవచ్చు. ఇక అమ్మడికి %అమా%ంఅర్జెంటుగా ఒక మంచి సక్సెస్ రావాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం చేస్తున్న సినిమాలలో బిగ్ మూవీగా హరహర వీరమల్లు తెరకెక్కుతోంది. మరి నిధికి ఆ సినిమా ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.

